




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 42 | శుక్రవారం 7 - 3 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 42 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 7 FRIDAY MARCH 2025 PAGES : 8 Rs :2-00


## నారా లోకేశ్ చొరవతో ఏర్పాటైన 'మన మిత్ర'లో 200కి చేరిన సేవలు

**వాట్సాప్ గవర్నెన్స్ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు: ఇటీవలే మన మిత్ర పేరిట వాట్సాప్ వేదిక ప్రారంభం**

**తొలుత 161 రకాల సేవలతో ప్రారంభం: ఇప్పుడా సేవల సంఖ్య మరింత పెరిగిన వైనం**



అమరావతి : పౌరసేవలను మరింత సులభతరంగా ప్రజలకు అందించేందుకు మంత్రి నారా లోకేశ్ చొరవతో ఏర్పాటైన 'మన మిత్ర' దూసుకుపోతోంది. 'మన మిత్ర' పేరిట ఏపీ ప్రభుత్వం ప్రారంభించిన వాట్సాప్ గవర్నెన్స్ విజయవంతంగా ప్రజలకు సేవలందిస్తోంది. ఈ ఏడాది జనవరి 30వ తేదీన మంత్రి లోకేశ్ చేతుల మీదుగా దేశంలోనే తొలిసారిగా 161 రకాల పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందించేందుకు ప్రారంభించిన మన మిత్ర... కేవలం 50 రోజుల్లోనే 200 సేవలు అందించే అద్భుతమైన మైలురా యిని అందుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ గవర్నెన్స్ శక్తికి ఇదో నిదర్శనంగా చెప్పొచ్చు. గత ఏడాది అక్టోబర్ 22న ఢిల్లీలో మంత్రి లోకేశ్ మెటా ప్రతినిధులతో ఏపీ ప్రభుత్వం తరపున ఒప్పందం చేసుకున్నారు. ఇటీవల టెన్త్, ఇంటర్ విద్యార్థులు తమ హాల్ టిక్కెట్లను సైతం వాట్సాప్ ద్వారా పొందగలిగారు. ప్రజలు వివిధ రకాల పౌరసేవల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా చేసేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మన మిత్ర నెం. 9552300009 కు వాట్సాప్ సందేశం పంపడం ద్వారా ప్రస్తుతం 200 రకాల పౌర సేవలను ఏపీ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. అందులో విద్య, దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ, రెవెన్యూ, అన్న క్యాంటీన్, సీఎంఆర్‌ఎఫ్, మున్సిపల్ శాఖల సేవలు కూడా ఉన్నాయి. విద్యుత్తు బిల్లులు, పన్నుల చెల్లింపుల వంటి సేవలతో పాటుగా దేవాలయాల్లో దర్శనాలు, వసతి గదుల బుకింగ్, విరాళాల సమర్పణకు ఇది ఉపయోగపడుతోంది. అలాగే పర్యాటక ప్రదేశాల సమాచారం, టికెట్ బుకింగ్ వంటివి ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈజీగా చేసుకోవచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించిన భూ రికార్డులు, ఆదాయ ధ్రువీకరణ వంటి సర్టిఫికెట్లు కూడా సులభంగా పొందొచ్చు. అధునాతన సాంకేతికత వినియోగం ద్వారా ప్రజలకు పౌరసేవలను ఇంటిముంగిటికే తీసుకెళ్లడం విప్లవాత్మకమైన పరిణామం.

## భారత్‌పై విధిస్తున్న సుంకాల మీద చర్చించేందుకు గోయల్ అమెరికా వెళ్లారు: నిర్మలా సీతారామన్




అమరావతి: భారత్‌పై అమెరికా విధిస్తున్న సుంకాల అంశం మీద చర్చించేందుకు కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లారని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అమెరికా వాణిజ్య మంత్రిత్వ శాఖతో ఆయన చర్చలు జరుపుతున్నారని వెల్లడించారు. భారత్ ఎగుమతులను దృష్టిలో ఉంచుకొని చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు.వ్యాపారవేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్లు, న్యాయవాదులు, వివిధ సంఘాల నుండి సలహాలు, సూచనలను తీసుకొని బడ్జెట్‌లో మార్పులు చేర్పులు చేస్తామని స్పష్టం చేశారు. బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టిన తర్వాత గడువు ఉంటుందని, పార్లమెంటు తిరిగి ప్రారంభమయ్యాక ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరుగుతుందని గుర్తుచేశారు. ఆ తర్వాతే ఆమోదిస్తామని తెలిపారు. అవసరమైన అభిప్రాయాలు, సూచనలు వస్తే సవరణలు చేసి ఆమోదిస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వం రోడ్లు, ఆసుపత్రులు, విమానాశ్రయాలను నిర్మిస్తోందని తెలిపారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ఒక్కో ఇంటికి తాగు నీరు అందిస్తున్నట్లు వెల్లడించారు. మనం ఉపయోగించుకునే వాటికే పన్నులు చెల్లిస్తామని తెలిపారు. కారును కొనుగోలు చేసిన వారే పన్నులు చెల్లిస్తారని, కొనుగోలు చేయని వారు పన్ను చెల్లించరని తెలిపారు. రోడ్డును వినియోగించుకున్న వారే టోల్ ట్యాక్స్ చెల్లిస్తారని తెలిపారు. ఉపయోగించుకునే వాటికి పన్నులు చెల్లిస్తేనే రోడ్లు నిర్మించగలమని అన్నారు.

## గత ప్రభుత్వం రేషన్ బియ్యం విషయంలో ఆర్గనైజ్డ్ మాఫియాను తయారుచేసింది: నాదెండ్ల మనోహర్



అమరావతి : శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆహారం, పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమాధానమిచ్చారు. గత ప్రభుత్వం రేషన్ బియ్యం విషయంలో ఆర్గనైజ్డ్ మాఫియాను తయారుచేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో 76,854 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్ చేస్తే..... కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే 60 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేసిందని చెప్పారు. అంతేకాకుండా వారిపై క్రిమినల్ కేసులతో పాటు పీడీ యాక్ట్ ఉపయోగించడం జరిగిందని తెలిపారు."రాష్ట్రంలో 2019-2024 మధ్య పౌరసరఫరాల దాడులలో 76,854 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ అరెస్ట్ అయిన వారి సంఖ్య 9,664 మంది. ఇందులో 148 మందిని రెండుసార్లు కంటే ఎక్కువ పర్యాయాలు అరెస్ట్ చేశారు. వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు జిల్లా సెషన్స్ కోర్టు ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయి. బియ్యంతో పాటు 512 వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. కాకినాడలో 50 వేల మెట్రిక్ టన్నులు బియ్యం జప్తు చేశారు. ఇందులో 25 వేల 386 మెట్రిక్ టన్నులు పీడీఎస్ బియ్యంగా గుర్తించారు. 13 సంస్థలపై కేసు నమోదైంది. క్షేత్రస్థాయిలో ఇప్పటికీ రేషన్ బియ్యం కోసం ఎదురుచూసే వాళ్లు ఉన్నారు. త్వరలో క్యూఆర్ కోడ్ తో కొత్త రేషన్ కార్డులు అందిస్తాం" అని నాదెండ్ల వివరించారు.

## త్వరలోనే ఆకివీడు- దిగమర్రు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**పనులు వేగవంతంగా చేసే విధంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ**

**కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయక మంత్రి శ్రీనివాస వర్మ వెల్లడి**






ఢిల్లీ/భీమవరం : త్వరలో ఆకివీడు- దిగమర్రు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి అని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయక మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఇతర ఎన్డీయే మంత్రులు, ఎంపీలతో కలిసి కేంద్ర రోడ్డు, రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ మంత్రి నితిన్ గడ్కరి నీ మర్యాదపూర్వకంగా ఢిల్లీలో కలవడం జరిగిందని, రాష్ట్రానికి సంబంధించిన వివిధ జాతీయ రహదారుల నిర్మాణం గురించి చర్చించడమైనది అన్నారు. అదే సందర్భంలో ఇప్పటికే కేంద్రం నుంచి అనుమతి వచ్చిన ఆకివీడు - దిగమర్రు ( NH - 165 ) బైపాస్ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు విడుదల చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తాను తీసుకువెళ్లడం జరిగిందని శ్రీనివాస వర్మ ఢిల్లీ నుంచి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా వాసులు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్నా బైపాస్ రోడ్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించవలసిందిగా తాను చేసిన విజ్ఞప్తికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్పందించి వెంటనే అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ తెలిపారు. త్వరలోనే బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయటానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్‌లపై ప్రకాశ్ కారత్ తీవ్ర విమర్శలు

న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై సీపీఎం నేత ప్రకాశ్ కారత్ తీవ్ర విమర్శలు చేశారు. సీపీఎం రాష్ట్రస్థాయి సమావేశాలు ఈ రోజు కేరళలోని కొల్లాంలో ప్రారంభమయ్యాయి. తన ప్రారంభోపన్యాసంలో ప్రధాని మోదీ ప్రభుత్వాన్ని నియో ఫాసిస్ట్ ప్రభుత్వంగా అభివర్ణించారు.పార్టీ రూపొందించిన రాజకీయ తీర్మాన ముసాయిదాలో ఎన్డీయే ప్రభుత్వాన్ని నియో ఫాసిస్ట్ ప్రభుత్వమని పేర్కొన్నట్లు చెప్పారు. ప్రస్తుతం మోదీ ప్రభుత్వం ఫాసిస్ట్ కాదని, నియో ఫాసిస్ట్ విధానాలతో ముందుకు సాగుతోందని ధ్వజమెత్తారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితిని వెల్లడించేందుకు తాను మొదటిసారి నియో ఫాసిస్ట్ పదాన్ని వాడినట్లు చెప్పారు. ప్రతి దేశంలోనూ ఫాసిస్టు శక్తులు ఉంటాయని, ఓ గ్రూపును వాళ్లు శత్రువుగా భావిస్తారని పేర్కొన్నారు. అలా శత్రువులుగా భావించే వారిలో మైనార్టీలు ఉండవచ్చు, శరణార్థులు కావొచ్చునని వ్యాఖ్యానించారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీద కూడా ప్రకాశ్ కారత్ మండిపడ్డారు. ఆయన పందొమ్మిదో శతాబ్దపు సామ్రాజ్యవాది అని విమర్శించారు. రాజ్యాలను సొంతం చేసుకోవాలని ట్రంప్ చూస్తున్నట్లుగా ఉందని ఆయన అన్నారు. పనామా కెనాల్, గ్రీన్ ల్యాండ్, కెనడా, గాజా స్ట్రిప్‌లపై ట్రంప్ కన్నేశారని ధ్వజమెత్తారు. ట్రంప్ తరహాలోనే నరేంద్ర మోదీ కూడా ఇజ్రాయెల్‌కు మద్దతు ఇచ్చారని విమర్శించారు. వారి నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు.

## ఎమ్మెల్సీగా నాగబాబు అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ 10 మంది జనసేన ఎమ్మెల్యేల సంతకాలు



అమరావతి: ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీట్లకు ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఇటీవలే నోటిఫికేషన్ వచ్చింది. జనసేన పార్టీ నుంచి నాగబాబుకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నిర్ణయించారు. ఈ నేపథ్యంలో, ఎమ్మెల్సీగా నాగబాబు నామినేషన్ కు అవసరమైన పత్రాలను జనసేన వర్గాలు సిద్ధం చేస్తున్నాయి. తాజాగా, ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ 10 మంది జనసేన ఎమ్మెల్యేలు సంతకాలు చేశారు. సంతకాలు చేసిన వారిలో మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, పంతం నానాజీ, లోకం నాగమాధవి, ఆరణి శ్రీనివాసులు, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, పత్సమట్ల ధర్మరాజు, అరవ శ్రీధర్, బత్తుల బలరామకృష్ణ ఉన్నారు.

## క్లీన్ చిట్ వచ్చింది... ఇక దూసుకెళతా: కిరణ్ రాయల్

అమరావతి: తిరుపతి జనసేన ఇన్చార్జిగా ఉన్న కిరణ్ రాయల్ ను... పార్టీ హైకమాండ్ తాత్కాలికంగా పక్కన పెట్టిన సంగతి తెలిసిందే. లక్ష్మీ రెడ్డి అనే మహిళ... కిరణ్ రాయల్ తనను మోసం చేశాడని, రూ.1.20 కోట్లు ఎగ్గొట్టాడని ప్రెస్ మీట్ పెట్టడంతో జనసేన పార్టీ విచారణకు ఆదేశించింది. అయితే, లక్ష్మీరెడ్డి కొన్నిరోజుల కిందట మళ్లీ మీడియా ముందుకు వచ్చి... కిరణ్ రాయల్ తో తనకు గొడవలేమీ లేవని, అన్నీ సర్దుబాటు అయ్యాయని యూటర్న్ తీసుకుంది. తన ఇబ్బందులను కొందరు రాజకీయాల కోసం వాడుకున్నారని ఆమె వాపోయింది. ఇక, తనపై వచ్చిన ఆరోపణలు వీగిపోవ డంతో కిరణ్ రాయల్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో మీడియా ముందుకు వచ్చిన ఆయన... తనకు క్లీన్ చిట్ వచ్చిందని, ఇక నేషనల్ హైవేపై దూసుకెళ్లినట్టు దూసుకెళతా అని ఆనందంగా చెప్పారు. ఇప్పటివరకు జరిగిన పరిణామాలన్నీ తన మంచికే జరిగాయని భావిస్తానని అన్నారు. ఎవరు ఎలాంటి వారో తెలిసిందన్నారు.తనకు, లక్ష్మీ రెడ్డికి మధ్య ఆర్థిక లావాదేవీలు మాత్రమే ఉన్నాయని, ఆమెను అడ్డంపెట్టుకుని తనను తొక్కేయాలని ప్రయత్నించారని కిరణ్ రాయల్ ఆరోపించారు.

# భవననిర్మాణ కార్మికుల సంక్షేమం కొరకు భవన నిర్మాణ దారుల నుండి 1% లేబర్ సెస్ వసూలు చేయాలి .... జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 06 : ప్రభుత్వ మరియు ప్రైవేటు భవన నిర్మాణ దారుల నుండి 1% లేబర్ సెస్ వసూలు చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ జిల్లా కార్మికుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం 1996 ప్రకారం 1% లేబర్ సెస్ వసూలు చేయాలని ఆయన అన్నారు. వసూలు చేయబడిన సెస్ ను కార్మిక శాఖకు చలానా రూపంలో అందజేయాలన్నారు. సెస్ వసూలు చేసినా కార్మిక శాఖకు అందటం లేదని ఆయన తెలిపారు. 2 జూన్ 2014 నుండి మంజూరు చేయబడిన పనులకు సంబంధించి నివేదిక తయారు చేసి కార్మిక శాఖకు అందజేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్మిక సెస్ ను 10 లక్షలకు మించి నిర్మించే ప్రైవేట్ భవనాలకు, ప్రభుత్వం నిర్మించే ప్రతి భవనానికి అమలు చేయాలని అధికారులకు ఆయన సూచించారు.జిల్లా పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు పనులను మంజూరు చేసినప్పుడు వాటిని కార్మిక శాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. పంచాయతీలలో భవన నిర్మాణాలకు సెస్ వసూలు చేయడం లేదని వాటిని జిల్లా పంచాయతీ అధికారులు పర్యవేక్షించాలని ఆయన అన్నారు. ఈ విధంగా వసూలు చేసిన సెస్ ను వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కేటాయించబడుతు ందని ఆయన తెలిపారు. ఈ చట్టం భవన నిర్మాణాలకు మాత్రమే వర్తిస్తుందని ఆయన అన్నారు.

కాంట్రాక్టర్లకు నగదు చెల్లించేటప్పుడు 1% సెస్ జమ చేసుకొని మిగిలిన మొత్తం చెల్లించాలని ఆయన తెలిపారు. ఈ విధంగా వసూలు చేయబడిన సెస్ మొత్తమును ఎప్పటికప్పుడు చలానా ద్వారా కార్మిక శాఖకు జమ చేయాలని ఆయన తెలిపారు. ఎవరు కూడా ఈ చట్టమును విస్మరించకుండా 100% వసూలు చేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. వివిధ రంగాలలో పనిచేసే కార్మికుల పేర్లను ఈశ్రం పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ విధంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం వలన కార్మికుల యొక్క సంక్షేమానికి లబ్ధి చేకూరే విధంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ సహాయ కమిషనర్ వెంకట శివప్రసాద్, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇ అనంతరాజు, ఎడి మైన్స్ రాజేష్, వ్యవసాయ మార్కెటింగ్ మేనేజర్ రమేష్, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మహిళాదినోత్సవమును పురస్కరించుకొని జిల్లా పోలీసులు ఘనంగా నిర్వహిస్తున్న మహిళాసాధికార వారోత్సవాలు




రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 06: సమాజ అభివృద్ధిలో మహిళా పాత్ర అత్యంత కీలకమైనదని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ అన్నారు. భద్రత చర్యలలో పోలీస్ శాఖ వినియోగించు పరికరాలు, ఆయుధాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో జిల్లా పోలీస్ అధికారులు గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఓపెన్



హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మహిళా పోలీస్ అధికారులు, విద్యార్థినిలతో కలిసి అడిషనల్ ఎస్పీ రిబ్బన్ కత్తిరించి “ఓపెన్ హౌస్” కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వయంగా డ్రోన్ ఎగురవేసి డ్రోన్ పనిచేసే విధానం, పోలీస్ శాఖకు ఏవిధంగా ఉపయోగపడుతుంది అనువిషయాల గురించి విద్యార్థులకు వివరించారు. “ఓపెన్ హౌస్” కార్యక్రమాన్ని తిలకించేందుకు వివిధ పాఠశాలల, కళాశాలల నుండి విచ్చేసిన విద్యార్థినులతో అడిషనల్ ఎస్పీ ఇతర పోలీసు అధికారులు మమేకమై మహిళలకు రక్షణ, భద్రత కల్పించేందుకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు, అత్యవసర పరిస్థితులలో సంప్రదిం చవలసిన బాలబాలికలకు సంబంధించిన సమస్యలకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098, మహిళలకు సంబందించిన సమస్యలకు ఉమెన్ హెల్ప్ లైన్ 181, పోలీస్ శాఖను సంప్రదించేందుకు పోలీస్ హెల్ప్ లైన్ 112, సైబర్ నేరాలకు గురైతే సంప్రదించవలసిన సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 ల గురించి, విధి నిర్వహణలో పోలీసులు వినియోగిస్తున్న వివిధ రకాల ఆయుధాలు, తుపాకులు, బాంబ్ డిస్పోజల్స్ పరికరాలు, పోలీసు డాగ్స్, డ్రోన్స్, సాంకేతికత, బాడీ వోర్న్ కెమెరాలు, కమ్యూనికేషన్ విభా గాల్లో వినియోగిస్తున్న ఇక్విప్మెంట్ గురించి, నేర స్థల పరిశీలనలో క్లూస్ టీం ఆధారాలు, ఫింగర్ ప్రింట్స్ సేకరించడాన్ని వివరించారు. పోలీసుశాఖ పట్ల ఆసక్తిని విద్యార్థినుల్లో పెంచేందుకుగాను మహిళా సబ్ స్పెక్టరు పోలీసు యూనిఫామ్స్ కటౌట్ ను ఏర్పాటు చేసి, బాలికలు కటౌట్స్ వద్ద నిలబడి, ఫోటోలు, తీసుకొనే విధంగా ఏర్పాటు చేసి, విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా మహిళా సాధికారత వారోత్సవాలను మార్చి 1 నుండి నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచనలతో విద్యార్థినులకు మహిళల భద్రత పట్ల, పోలీసు విధుల పట్ల అవగాహన కల్పించేందుకు బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ‘ఓపెన్ హౌస్’ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిం దన్నారు. బాపట్ల పట్టణంలోని వివిధ పాఠశాలల, కళాశాలలకు చెందిన సుమారు 500 మంది విద్యార్థులు ‘ఓపెన్ హౌస్’ కార్యక్రమాన్ని వీక్షించారన్నారు. మహిళల భద్రత, రక్షణ, సమానత్వం, అభివృద్ధి, సాధికరతకు జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలను చేపట్టినామన్నారు. మహిళల గౌరవాన్ని పెంపొందించే సినిమాలను



ప్రదర్శించే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించను న్నామన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ఇతర శాఖల అధికారులను కలుపుకొని భారిస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు, ఏఆర్ డిఎస్పీ విజయ సారథి, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, మహిళా పీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, బాపట్ల పట్టణ, రూరల్, రూరల్ సర్కిల్ సిఐ లు రాంబాబు, శ్రీనివాసరావు, హరికృష్ణ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, బాపట్ల పట్టణంలోని పలు పాఠశాలల, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# సంప్రదాయ పద్ధతిలో వ్యవసాయం సాగు చేస్తేనే ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించగలం.... జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 06: సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ ఉత్పత్తులను మరింతగా పెంచాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సేంద్రియ వ్యవసాయం వార్షిక ప్రణాళికపై అనుబంధ శాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగం లేకుండా పంటలు సాగు చేయాలని కలెక్టర్ అన్నారు. సంప్రదాయ పద్ధతిలో వ్యవసాయం సాగు చేస్తేనే ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించగలమన్నారు. హరిత విప్లవం ద్వారా ఆహార ధాన్యాల కొరతను పూర్తిగా అధిగమించడం సంతోషదాయకమన్నారు. తదనంతరం ఎరువులు, పురుగు మందులు వాడకం పెరగడం, నూతన వంగడాలతో ఉత్పత్తుల దిగబడి పెంచినప్పటికీ ప్రజల ఆరోగ్యానికి భద్రత లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వాడకం, రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగంతో క్యాన్సర్ వంటి రోగాలకు ప్రజలు గురవుతున్నారని వివరించారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలంటే సంప్రదాయ వ్యవసాయానికి అనుకూలంగా రైతులు నడుంబిగించాల్సి ఉందని స్పష్టం చేశారు. రైతులే స్వయంగా విత్తనాలు సిద్ధం చేసుకోవాలన్నారు. అలాగే జీవామృతం వంటి సేంద్రియ ఎరువులను తయారు చేసుకుని వినియోగించుకోవాలన్నారు. 2025వ సంవత్సరంలో ఒక లక్ష 7 వేల 165 ఎకరాలలో సేంద్రియ పద్ధతిలోనే పంటలు సాగు చేయాలని వార్షిక ప్రణాళిక రూపొందించినట్లు ప్రకటించారు. 62 వేల 97 మంది రైతులను సేంద్రియ వ్యవసాయ పద్ధతిలోకి తెచ్చేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కొరకు సమన్వయంతో అధికారులు పనిచేయాలని ఆయన మార్గనిర్దేశం చేశారు. సేంద్రియ వ్యవసాయంపై గ్రామాలలో విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. ఇప్పటికే కొన్ని పంటలను సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్నట్లు వివరించారు. ఈ సంవత్సరంలో వరి, శనగ, మినుము, పెసర, జొన్న, మొక్కజొన్న, కూరగాయలు, పండ్ల తోటల సాగు విస్తృతంగా వ్యాప్తి చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలలోని మహిళా రైతులందరికీ చైతన్య కార్యక్రమాలతో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని 362 గ్రామ సంఘాలలో సమావేశాలు నిర్వహించి, మహిళ రైతులతో చర్చించాలన్నారు. సిఎన్ఎఫ్ కింద పనిచేస్తున్న 385 మంది ఐసీపిఆర్, యూనిట్ ఇన్చార్జిలు, మాస్టర్ ట్రైనర్లను క్షేత్రస్థాయిలోకి పంపాలన్నారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం పూర్తిగా తగ్గించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వాటి వల్ల కలిగే నష్టాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సేంద్రియ వ్యవసాయంపై కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. ఈనెల 30వ తేదీలోగా ఖరీఫ్ పంటల సాగుపై గ్రామస్థాయిలో సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. జిల్లా స్థాయిలో నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. సేంద్రియ ఉత్పత్తులను పెంచడమే లక్ష్యంతో అధికారులు ముందుకు సాగాలన్నారు. ఇందుకోసం డి ఆర్ డి ఏ అధికారులు సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రైతులకు అవసరమైన రుణ సదుపాయం కల్పించాలన్నారు. డ్వామా ద్వారా వ్యవసాయ కూలీలను చైతన్య పరచాలన్నారు. ఉద్యాన పంటల వైపు రైతులు మొగ్గు చూపేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పంటలు సాగు సమయంలోనూ, ఎరువుల తయారీ, వినియోగంపై అవగాహన కల్పించడం, దిగుబడి సమయంలో రైతులకు తగిన సూచనలు ఇవ్వాల్సి ఉందన్నారు. పంట చేతికి వచ్చిన తదుపరి రైతులకు మంచి ధర లభించేలా మార్కెట్ సౌకర్యం కల్పించాలని, ఇ-మార్కెటింగ్ విధానంపై అవగాహన కల్పించాలన్నారు. సంబంధిత వ్యక్తులతో రైతులను అనుసంధానించాలన్నారు. అనుబంధ శాఖలంతా సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రామకృష్ణ సేంద్రియ వ్యవసాయం ఏపీ సీఎన్ఎఫ్ డిపిఎం వాణిశ్రీ, అదనపు మోహన్ కుమార్, ఉద్యాన శాఖ ఏడి జెన్నమ్మ, డ్వామా పిడి విజయలక్ష్మి, డిఆర్డిఏ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమం

## ముఖ్యఅతిథిగా రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి





రాయల్ జర్నలిజం, కుప్పం మార్చి 6 : చిత్తూరు జిల్లా కుప్పం మండలం పైపాళ్యం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్ర మం గురువారం ఘనంగా జరి గింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కు నత్తం మణి, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉపా ధ్యక్షులు, కుప్పం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం లు హాజరయ్యారు. రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి చెక్కు నత్తం మణి మాట్లాడుతూ... విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అలాగే క్రీడలలో కూడా రాణించాలన్నారు. విద్యతోనే భవిష్యత్తు బంగారు బాటగా మారుతుందని పేర్కొన్నారు. ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి ఎస్ మునిరత్నం మాట్లాడుతూ...పాఠశాల అభివృద్ధికి సూచనలు సలహాలు అందించారు. అలాగే తన వంతు సహకారం పాఠశాలకు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, జెకె సంతోష్, కనకరాజు, భరణి, గోవిందస్వామి, మాజీ సర్పంచ్ ఉమామహేశ్వరి, ఎంపీటీసీ ఆర్ముగం, పాఠశాల చైర్మన్ దామోదరం, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# పంచాయతీల్లో తడి పొడి చెత్త సేకరణపై ముమ్మర అవగాహన

## జిల్లాలో 150 గ్రామపంచాయతీలు ఎంపిక :డిపిఓ శాంతామణి



రాజమహేంద్రవరం (రాయల్ జర్నలిజం)మార్చి , 6 : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు గ్రామ పంచాయతీల ద్వారా ఇంటింటికి తడి పొడి చెత్త సేకరణకు సంబంధించి ముమ్మర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తూర్పుగోదావరి జిల్లా పంచాయతీ అధికారిణి వి. శాంతామణి తెలిపారు. గురువారం ఆమె రాజమహేంద్రవరం డివిజన్ పంచాయతీ అదికారిణి ఎమ్. నాగలత తో కలిసి కడియం మండలం లోని వేమగిరి, కడియం, జేగురుపాడు,మురమండ, దుళ్ల, వీరవరం, కడియపుసావరం గ్రామాలను పర్యటించారు. ఆయా గ్రామాల్లో తడి పొడి చెత్త సేకరణకు సంబంధించి నిర్వహిస్తున్న ఇంటింటికి అవగాహన కార్యక్రమాన్ని పరిశీలించారు. అలాగే ఆయా గ్రామాల్లో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు.ఆయా కేంద్రాల పనితీరును మెరుగుపరిచేందుకు సంబంధిత గ్రామ కార్యదర్శులకు డిపీవో,డిఎల్పీవోలు తగు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా డిపివో శాంతామణి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 150 గ్రామ పంచాయతీలను ఐవిఆర్ఎస్(ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్) కు రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. ఈనెల మూడో వారం నుండి ఈ సిస్టమ్ ద్వారా ప్రభుత్వం నేరుగా ఆయా ఇంటి యజమాలకు ఫోన్ చేసి ప్రజాభిప్రాయ సేకరణ తీసుకుంటారన్నారు. గ్రామాల్లో తడి పొడి చెత్త సేకరణ ఏ విధంగా జరుగుతుంది అలాగే చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పనితీరు ఎలా ఉంది అనే అంశాలను ప్రభుత్వం నేరుగా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు వివరించారు. అందువల్ల ఈ చెత్త సేకరణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కడియం మండల పంచాయతీ విస్తరణాధికారి ఎస్ వి రాంప్రసాద్,గ్రేడ్ 1 కార్యదర్శిలు రూప్ చంద్, ఎ. శ్రీనివాసరావు, శ్రీనివాస్ రెడ్డి, ఆర్. సత్యనారాయణ, వెంకటలక్ష్మి తదితరులు ఉన్నారు.

# ప్రతినెల 3వ శనివారం స్వచ్ఛాంధ్ర దినోత్సవాన్నివిజయవంతంగా నిర్వహించాలి:సిఎస్

అమరావతి: స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో భాగంగా ప్రతి నెలా మూడవ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,ఇతర ప్రాంతాలన్నిటిలో స్వచ్ఛాంధ్ర దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని శాఖలను ఆదేశించారు.స్వర్ణాంధ్ర,స్వచ్ఛాంధ్రకు సంబంధించి కార్యక్రమాల ఖరారుపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన కార్యదర్శులు,శాఖాధిపతులతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రతి నెలా మూడవ శనివారం క్రమం తప్పకుండా స్వచ్ఛాంధ్ర దివస్ ను నిర్వహించాలని అన్ని శాఖలను ఆదేశించారు. ఇప్పటికే జనవరి,ఫిబ్రవరి మాసాల్లో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర దినోత్సవాలకు సంబంధించి ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకుని ఈనెల 15వ తేదీన నిర్వహించే స్వచ్ఛాంధ్ర దినోత్సవాన్ని మరింత పకడ్బందీగా విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.స్వచ్ఛాంధ్ర దినోత్సవాన్ని నిర్వహించడంతో పాటు ఆయా కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను వైబ్ సైట్లో అప్ లోడ్ చేయాలని చెప్పారు.విజన్ 2047 కింద పరిశుభ్ర,ఆరోగ్య,హరిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిద్దేందుకు తగిన ప్రణాళికలను రూపొందించడం జరిగిందని వాటిని సక్రమంగా అమలు చేయడం ద్వారా లక్ష్య సాధనకు కృషి చేయాలని సిఎస్ విజయానంద్ స్పష్టం చేశారు. పర్యావరణానికి అత్యంత హాని కలిగించే ప్లాస్టిక్ వస్తువులు మరీ ముఖ్యంగా ఒకసారి వినియోగించి వదిలేసే ప్లాస్టిక్ వస్తువుల నిషేధానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం తోపాటు వాటి స్థానంలో పర్యావరణ హితమైన విధానంలో గ్లాసులు,కప్పులు,ప్లేట్లు,క్యారీ బ్యాగులు వంటివి తయారీకి చర్యలు తీసుకోవాల్సి ఉందని సిఎస్ విజయానంద్ స్పష్టం చేశారు.ఇందుకుగాను చేనేత జౌళి శాఖ తగిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తే ఎంఎస్ఎఇ,ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు,స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ల ద్వారా వాటిని ప్రోత్సహించేందుకు తగిన చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు.ప్లాస్టిక్ వస్తువుల నిషేధంలో భాగంగా వాటిని తయారు చేసే పరిశ్రమలు,సంస్థల స్థాయిలోనే వాటి ఉత్పత్తి జరగకుండా వాణిజ్య పన్నులు,పరిశ్రమల శాఖలు దృష్టి సారించాలని సిఎస్ విజయానంద్ చెప్పారు.ఈసమావేశంలో రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్వర్ణాంధ్ర,స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల గురించి వివరిస్తూ స్వచ్ఛాంధ్ర అనేది స్వర్ణాంధ్ర విజన్ 2047 కు 9వ పిల్లరని పేర్కొన్నారు.దీనిలో భాగంగా గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లోని గృహాలన్నిటిలోను ప్రతి ప్రాంతంలోను పరిశుభ్రతను పాటించడం,వ్యర్థాల నిర్వహణ,రీసైక్లింగ్ కు సంబంధించి ఉత్తమ విధానాలను అవలంభించడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు.స్వర్ణాంధ్ర,స్వచ్ఛాంధ్ర(%జూజూజూ%)కు సంబంధించి ఇప్పటికే ప్రత్యేక రోడ్డు మ్యాప్ రూపొందించి గత జనవరి 17న జిఓ ఆర్టి సంఖ్య 24 ద్వారా స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని వివరించారు.ఈకార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు వీలుగా రాష్ట్ర స్థాయిలో ప్రతి శాఖలోను,జిల్లా స్థాయిలోను నోడలు అధికారులను నియమించుకోవాలని చెప్పారు.అంతేగాక ఈకార్యక్రమాల పర్యవేక్షణకు కార్యదర్శి,జిల్లా స్థాయిలో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ కేంద్రాలను ఏర్పాటు చేసి పర్యవేక్షించా లన్నారు.అదే విధంగా ఈవెంట్ రోజు కార్యక్రమాల వివరాలను సాసా(%జూజూజూ%)యాప్ లో ఎప్పటికప్పుడు అప్ లోడ్ చేయాలని చెప్పారు.స్వచ్ఛాంధ్ర దినోత్సవ కార్యక్రమంపై జిల్లా కలక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సురేశ్ కుమార్ సూచించారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్ళేందుకు కొన్ని శాఖల వారీ ఈవెంట్ డే కార్యక్రమాలను రూపొందించడం జరిగిందని ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ వివరించారు.మున్సిపల్ పరిపాలన శాఖకు సంబంధించి మెగా అర్బన్ క్లీన్ అప్ డ్రైవ్ కింద వివిధ నగరాలు,పట్టణాల్లో వీధులు,పార్కులు, మార్కెట్ల పరిశుభ్రం చేయడం,స్వచ్ఛ వార్డు చాలెంజ్,ప్లాస్టిక్ ఫ్రీ మార్కెట్ క్యాంపెయిన్,డ్రైన్ల క్లీనింగ్,డీసిల్టింగ్ క్యాంపెయిన్,బ్యూటిఫి కేషన్ ఆఫ్ పబ్లిక్ ప్లేసెస్,గ్రార్బేజి ఫ్రీ సిటీస్ క్యాంపెయిన్,పబ్లిక్ టాయిలెట్ మెయిన్టెన్స్ డ్రైవ్, స్ట్రీట్ వెండర్ హైజీన్ అవగాహన,వేస్టు టు వెల్తు ఎగ్జిబిషన్,స్వచ్ఛ అపార్టుమెంట్ మరియు గేటెడ్ కమ్యునిటీ కాంటెస్ట్,లేక్ మరియు కెనాల్ క్లీనప్ డ్రైవ్ వంటి కార్యక్రమాలను రూపొందించి నట్టు తెలిపారు.పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి స్వచ్ఛ గ్రామ సభ,రూరల్ క్లీన్లినెస్ డ్రైవ్,మోడల్ స్వచ్ఛ విలేజ్ అవార్డు,సాలిడ్,లిక్విడ్ వేస్ట్ మేనేజిమెంట్ అవగాహన,కమ్యునిటీ టాయిలెట్ నిర్వహణ డ్రైవ్,విలేజ్ వాటర్ బాడీ క్లీన్ అప్ డ్రైవ్,రూరల్ డ్రైనేజి సిస్టమ్ మెయిటెనన్స్,హౌస్ హోల్డు వేస్ట్ సెగ్రిగేషన్ ట్రైనింగ్,ఓపెన్ డిఫకేషన్ ఫ్రీ ప్లస్ అవగాహన,క్లీన్ అండ్ సేఫ్ డ్రింకింగ్ వాటర్ అవగాహన,స్వయం సహాయక సంఘాలతో స్వచ్ఛతా క్యాంపెయిన్ వంటి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు.పర్యా టక శాఖకు సంబంధించి హెరిటేజ్ సైట్ క్లీనింగ్ డ్రైవ్,ప్లాస్టిక్ ఫ్రీ టూరిస్ట్ జోన్,పవిత్ర స్థలాలు,పర్యాటక ప్రాంతాల్లో ప్లాస్టిక్ ఫ్రీ ఫిలిగ్రిమేజ్ క్యాంపెయిన్,హోలీ వాటర్ క్లీనప్,క్లాత్ బ్యాగులు పంపిణీ,గ్రీన్ టెంపుల్ ఇనీషియేటివ్,పరిశ్రమలు,వాణిజ్య ప్రాంతాల్లో ఉత్తమ స్వచ్ఛ ఇండస్ట్రీ,షాపు అవార్డులు,ఇండస్ట్రియల్ వేస్ట్ మేనేజిమెంట్ వర్కు షాపులు,జీరో వేస్టు ఆఫీస్ చాలెంజ్,ఎనర్జీ మరియు వాటర్ కన్జర్వేషన్ అవగాహన,గ్రీన్ బెల్టు డెవలప్మెంట్ వంటి కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందని చెప్పారు.అంతేగాక అన్ని శాఖలు అందరూ ఉమ్మడిగా నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించి పబ్లిక్ ప్రాంతాల్లోమాస్ క్లీన్లినెస్ డ్రైవ్,ట్రీ ప్లాంటేషన్ డ్రైవ్,వేస్టు సెగ్రిగేషన్ వర్కు షాపులు,కమ్యునిటీ కంపోజిటింగ్,స్వచ్ఛ ప్లెడ్జీ సెరిమనీలు,స్వచ్ఛాంధ్ర మారతాన్,ప్లాస్టిక్ కలక్షన్ క్యాంపెయిన్,బీచ్ క్లీనప్ డ్రైవ్ లు,గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో సరస్సులు,నదులు, చెరువులు,కాలువల వెంబడి వేస్టు బాడీ రెస్టోరేషన్ కార్యక్రమాలు, మానవహారాల నిర్వహణ వంటి కార్యకలాపాలను నిర్వహించాల్సి ఉంటుందని సురేశ్ కుమార్ పేర్కొన్నారు.ఈసమావేశంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ రెడ్డి, డైరెక్టర్ మున్సిపల్ పరిపాలన శాఖ జి.సంపత్ కుమార్,న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవి,స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చీఫ్ ఆపరేటింగ్ అధికారి దశరథరామి రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.అదే విధంగా వర్చువల్ గా వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి కృష్ణబాబు,సియం కార్యదర్శి ప్రద్యుమ్న ఇంకా వివిధ శాఖల కార్యదర్శులు,శాఖాధిపతులు పాల్గొన్నారు.

# నెల రోజుల్లో బీచ్ సుందరీకరణ పనులు పూర్తిచేసి సందర్శకులకు అందుబాటులో తీసుకురావాలి:జిల్లా కలెక్టర్ షణ్మోహన్



కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 6 : కాకినాడ ఎన్టీఆర్ బీచ్ సుందరీకరణ పనులు నెల రోజుల్లో పూర్తిచేసి సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ రూరల్ సూర్యాపేట- ఎన్టీఆర్ బీచ్ లో జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ షణ్మోహన్..పర్యాటక, కాకినాడ నగరపాలక సంస్థ, పంచాయతీ, కుడా తదితర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న వివిధ కార్యకలాపాలు, బీచ్ క్లీనింగ్,నూతనంగా చేపట్టబోయే వివిధ అభివృద్ధి కార్యకలాపాల పురోగతిపై జిల్లా కలెక్టర్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీచ్ ప్రదేశాలలో నిర్వహిస్తున్న క్లీనింగ్ పనులు సవ్యంగా లేకపోవడంపై జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, ఓ%డ%మ్ ఆపరేటర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీచ్ ప్రాంతానికి వచ్చే సందర్శకులు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించేందుకు అనువుగా బీచ్ పరిసరాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో కాకినాడ బీచ్ సుందరీకరణ, పరిసరాలు శుభ్రంగా ఉంచడం వంటి పనులు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. అధికారులు మరింత దృష్టి సారించి నెల రోజుల్లో పనులను పూర్తిచేసి సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సముద్ర తీర ప్రాంతాల అభివృద్ధి పనులు చేపట్టిందని ఆయన తెలిపారు. కాకినాడ బీచ్ పార్క్ కు వచ్చే సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్లాస్టిక్, తూటు, ఇతర పిచ్చిమొక్కలు తొలగించి క్లీన్ అండ్ గ్రీన్ గా బీచ్ పార్క్ ఉండేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ట్రైనీ ఐపీఎస్ సుస్మిత, కాకినాడ నగరపాలక సంస్థ ఎస్ఈ కామేశ్వరరావు, జిల్లా పర్యాటకశాఖ అధికారి పసుపులేటి పోశయ్య, అసిస్టెంట్ టూరిజం అధికారి వి.త్రిమూర్తులు, ఏపీటీడీసీ ఏఈ వెంకటేష్, కుడా ఈఈ రామారావు, జిల్లా పంచాయతీ సిబ్బంది ఇతర అధికారులు, అధికారులు పాల్గొన్నారు

# రేషన్ బియ్యం అక్రమ రవాణా దోషులను కఠినంగా శిక్షించాలి

## శాసనసభలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 6 : గత వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో పేదవాడికి అంద వలసిన రేషన్ బియ్యాన్ని కాకినాడను కేంద్రంగా చేసుకొని ఇతర దేశాలకు అక్రమంగా తరలించిన దోషలను కఠినంగా శిక్షించాలని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు గురువారం శాసనసభలో ప్రశ్నోత్తర సమయంలో ప్రశ్నించారు.ఈ సందర్భంగా వనమాడి కొండబాబు మాట్లాడుతూ పేదవాడికి అందవలసిన రేషన్ బియ్యాన్ని గత వైసిపి ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కలిసి లక్షల టన్నుల బియ్యాన్ని కాకినాడ కేంద్రంగా చేసుకొని ఇతర దేశాలకు తరలించి వేల కోట్ల రూపాయలను ప్రభుత్వ ప్రజాధనాన్ని దోచుకున్నారని, సివిల్ సప్లై చైర్మన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా తన కుటుంబ సభ్యులనే పెట్టుకుని మానస క్వాలిటీ ఎంటర్ప్రైజెస్ ద్వారా రేషన్ బియ్యంను ఇతర దేశాలకు తరలించారని, ప్రతిపక్ష పార్టీగా ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన గత పాలకులు స్పందించలేదని, తూతు మంత్రముగా కింద స్థాయిలో కొంతమంది వ్యక్తులపై కేసులు నమోదు చేసి జగన్ రెడ్డికి ద్వారంపూడి దోపిడీకి గత పాలకులు అధికారు లు సహకరించారని, కాబట్టి గత వైసిపి ఐదేళ్ల పాలనలో కాకినాడ కేంద్రంగా చేసుకొని ఇతర దేశాలకు తరలించిన రేషన్ బియ్యం అక్రమ రవాణా కుంభకోణంపై దర్యాప్తు చేపట్టి వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పౌరు సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ బియ్యం అక్రమ రవాణాన్ని పూర్తిగా అరికట్టడం జరిగిందని, గత పాలకులు చేసిన రేషన్ బియ్యం అక్రమ రవాణాపై లోతుగా దర్యాప్తు చేపట్టి దోషలను త్వరలోనే శిక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# వేసవిఎండల్లో కిలో వాట్స్ విద్యుత్ భారాలు తగవు: పౌరసంక్షేమ సంఘం

కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 6 : వేసవిలో అధికంగా వుండే గృహవిద్యుత్ వాడకాన్ని సంపద సృష్టికి ఆసరాగా చేసుకుని గృహ విద్యుత్ వినియోగదారులపై రాయితీలు ప్రకటిస్తూ అదనపు లోడ్ భారాలు మోపడం తగదని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. కిలో వాట్ కు రూ.1200లు మించితే రూ.2,450 రెండు కిలో వాట్స్ దాటితే రూ.3,650లు అదనంగా వసూలు చేసేందుకు టార్గెట్స్ పెట్టడం అంట కత్తెర చోద్యంగా వుందన్నారు. ట్రూఅప్ తదితర తాడు బొంగరం లేని అదనపు చార్జెస్ పేరిట విద్యుత్ బిల్లులు అధికం కాగా వేసవి ఎండల్లో కిలో వాట్ టార్గెట్స్ తగదన్నారు. ట్రాన్స్ కో ప్రకటించిన 50శాతం రాయితీ వేసవికి అడ్వాన్డ్ క్షవర కళ్యాణంగా వుంద న్నారు. యూనిట్ రేట్లు ఇప్పటికే అధికంగా వున్నందున అదనపు భారాలు రెండు కిలో వాట్స్ వరకు గృహ వినియోగదారులపై లేకుండా రద్దు చేయాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు డిమాండ్ చేశారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై ఎమ్మెల్సీ దువ్వాడ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

## రాష్ట్ర అగ్ని కుల క్షత్రియ డైరెక్టర్ తిరు మాని కుమార్ స్వామి



కాకినాడ రూరల్ (రాయల్ జర్నలిజం)మార్చి , 6 : గురువారం ఆయన కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలో ఆయన స్వగృహం వద్ద ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని తిట్టమని మీకు ఆ స్క్రిప్ట్ ఎవరు పంపించారని, ఆ స్క్రిప్ట్ చదవటానికి మీకు ఎంత ఇచ్చారు చెప్పండి. ఇప్పటికి స్వపక్షము లో విపక్షముల ప్రజా సమాసాలపై పోరాటం కొనసాగిస్తున్న జనసేన పార్టీ మాత్రమే అని వైఎస్ఆర్సిపి పార్టీ కాదనిప్రతిపక్ష హోదా అనేది అడుక్కోకూడదు అది ప్రజా అభిమానం తో సంపాదించుకోవాలని కానీ మీకు ప్రజలు మిమ్మల్ని మీ పార్టీ ని తిరస్కరించారని, ఒక్కసారి అధికారం ఇచ్చినందుకే రాష్టాన్ని బ్రష్టు పరిచారు , ఆలయాలు ధ్వంసం చేసారు , ఆర్థిక విధ్వంసం చేసారు, రౌడీలను , క్రిమినల్స్ ను , సంఘవిద్రోహ శక్తులను పెంచి పోషించారు . జరిగిన నష్టాన్ని పూడ్చి మళ్లీ రాష్టాన్ని ప్రగతి పదం నడిపించే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తుందని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి వాగ్దానాని నెరవేరుస్తుందని మీ నాయకుడు జగన్ కోసం కాకుండా ప్రజల కోసం పని చేసుంటే మీకు ఈ పరిస్థితి వచ్చేది కాదు , ఇప్పటికైనా బుద్ధి తెచుకోకుంటే మీరు మీ పార్టీ కనుమరుగైపోవటం కాయం. మీ నీచ, స్వార్థ రాజకీయాలు మాని ప్రజల కోసం పనిచేయండి , రాష్ట్ర అభివృద్ధి కి సహకరించాలని సూచించారు,

# జైశంకర్ లండన్ పర్యటనలో భద్రతా వైఫల్యం.. ఒక్కసారిగా దూసుకొచ్చిన ఖలీస్థానీ..



న్యూఢిల్లీ : భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మార్చి 4న యూకే పర్యటనకు వెళ్లారు. అక్కడ యూకే విదేశాంగ మంత్రి, ఇతర ఉన్నతస్థాయి అధికారులతో ఆయన వరుస భేటీలతో బిజిబిజీగా గడుపుతున్నారు. ఆదివారం వరకూ ఆయన అక్కడే ఉంటారు. ఈ క్రమంలో లండన్ ఛాతమ్ హౌస్‌లో పలు అధికారిక సమావేశాలు ముగించుకుని బయటకు వస్తున్న జైశంకర్‌ను అడ్డుకోడానికి కొందరు ఖలిస్థానీ మద్దతుదారులు ప్రయత్నించారు. సెక్యూరిటీని దాటుకుంటూ కారు వద్దకు ఒకరు దూసుకొచ్చాడు.విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ లండన్ పర్యటనలో భారీ భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. ఆయన పర్యటనలో ఖలిస్థానీ మద్దతుదారులు దుశ్చర్యకు పాల్పడ్డారు. సెక్యూరిటీని దాటుకుంటూ ఓ దుండగుడు ఏకంగా జైశంకర్ కారుకు అత్యంత సమీపంగా దూసుకొచ్చాడు. లండన్‌లోని ఛాతమ్ హౌస్‌లో పలు అధికారిక సమావేశాలు ముగించుకుని జైశంకర్ బయటకు వస్తున్న సమయంలో కొంతమంది ఖలిస్థానీ మద్దతుదారులు కలకలం సృష్టించారు. నిరసన వ్యక్తం చేస్తుండగా.. ఓ దుండగుడు విదేశాంగ మంత్రి కారు వద్దకు వచ్చి ఘోరావ్ చేశాడు. చేతిలో ఉన్న భారత జాతీయ జెండాను అవమానించేలా ప్రవర్తించాడు.దీంతో అప్రమత్తమైన లండన్ పోలీసులు వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడితో పాటు మిగతా ఆందోళనకారులను అక్కడి నుంచి తరిమికొట్టారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రెండు రోజుల కిందట యూకే పర్యటనకు వెళ్లిన జైశంకర్ మార్చి 9వ తేదీ వరకు అక్కడే ఉండనున్నారు. తన పర్యటనలో బ్రిటన్ విదేశాంగ మంత్రి డేవిడ్ లామీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. భారత్-యూకే వ్యూహాత్మక సహకారం, వాణిజ్యం, విద్య, సాంకేతికత, రాజకీయ రంగాల్లో పరస్పర సహకారం వంటి అంశాలపైచర్చించారు.ఈ సందర్భంగా చాథమ్ హౌస్ జరిగిన 'ప్రపంచ వృద్ధి.. భారతదేశ పాత్ర' అనే అంశంపై ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జైశంకర్ ప్రసంగించారు. చర్చ సందర్భంగా, కశ్మీర్ సమస్య పరిష్కరానికి మధ్యవర్తిత్వం వహిస్తానన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆఫర్‌ను ప్రధాని నరేంద్ర మోదీ వినియోగించుకుంటారా? అన్న ప్రశ్నకు జైశంకర్ బదులిస్తూ.. మూడో పక్షం జోక్యం అవసరం లేదని ఉద్ఘాటించారు. భారత్ విధానాన్ని జైశంకర్ గట్టిగా సమర్థించారు. కశ్మీర్ వివాదం పరిష్కారానికి ఆర్టికల్ 370 రద్దు, ఈ ప్రాంతంలో ఆర్థికాభివృద్ధి, ఎన్నికల్లో అధిక ఓటింగ్ నమోదు వంటివి నిర్ణయాత్మక చర్యలను భారత్ ఇప్పటికే తీసుకుందని సమాధానం ఇచ్చారు. మేము భారత్ అధీనంలో లేని పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను వెనక్కి తీసుకురావడం గురించి వేచిచూస్తున్నామని తెలిపారు. అదే జరిగితే కశ్మీర్ సమస్య పరిష్కారమైనట్టే అని వ్యాఖ్యానించారు.

# ఏపీలో కొత్త నేషనల్ హైవే.. ఈ రూట్‌లో నాలుగు లేన్లుగా..



అమరావతి : ఏపీలో మరో నేషనల్ హైవే పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ మేరకు కోస్తాతో పాటు ఉత్తరాంధ్రకు కీలకమైన రాజమహేంద్రవరం నుంచి విజయనగరం వరకు జాతీయ రహదారి 516-ఈ పనులు కొనసాగుతున్నాయి. అయితే ఈ హైవేలో చింతాలమ్మ ఘాట్ రోడ్డులో దూసుకెళ్లొచ్చు.. ఈ ఘాట్ రోడ్డు రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. గతంలో గంట సమయం పట్టే ప్రయాణం ఇప్పుడు 30 నిమిషాల సమయం పడుతోంది.ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారుల పనులు వేగవంతం అయ్యాయి. వీలైనంత త్వరగా పనుల్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో రాజమహేంద్రవరం నుంచి విజయనగరం వరకు జాతీయ రహదారి 516-ఈ పనుల్లో స్పీడ్ పెంచారు. ఈ నేషనల్ హైవేలో చింతాలమ్మ ఘాట్ రోడ్డు రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. గతంతో మలుపులు తిరిగిన ఇరుకుగా ఉన్న ఈ ఘాట్ రోడ్డులో ఇప్పుడు రయ్ అంటూ దూసుకెళ్లొచ్చు. గతంలో గంట సమయం పట్టే ప్రయాణం ఇప్పుడు అరగంటకు తగ్గింది.జాతీయ రహదారి 516-ఈ రాజమహేంద్రవరం నుంచి విజయనగరం వరకు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే మొదటి దశలో పాడేరు- అరకు మధ్య నిర్మాణ పనులు పూర్తి చేశారు. ఇప్పుడు కృష్ణాదేవిపేట మీదుగా రొంపుల ఘాట్, రంపచోడవరం జంక్షన్ నుంచి కొయ్యూరు, లంబసింగి, జి.మాడుగుల, పాడేరుకు రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. రంపచోడవరం నుంచి కొయ్యూరు వరకు రోడ్డు పనులు పూర్తి చేశారు. కొయ్యూరు నుంచి చింతాలమ్మ ఘాట్ మీదుగా కాట్రగెడ్డ వరకు రోడ్డు నిర్మాణం పూర్తయ్యింది. ప్రస్తుతం మధ్యలో ఉన్న వంతెనలకు అప్రోచ్ రోడ్ల నిర్మాణం జరుగుతోంది.ఈ మేరకు ఈ నేషనల్ హైవేలో ఉన్న ఘాట్ రోడ్డులో కొండ చరియలు విరిగిపడినా ఇబ్బంది లేకుండా, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సీసీ గోడలు, రాతి కట్టడాను నిర్మించారు. అలాగే గతంలో నిర్ణయించిన విధంగా కృష్ణాదేవిపేట నుంచి నర్సీపట్నం మీదుగా లంబసింగిని కలుపుదామనుకున్న ఈ నేషనల్ హైవేను మార్పు చేసి కృష్ణాదేవిపేట నుంచి డైవర్ట్ చేసిన సంగతి తెలిసిందే. గతంలో కృష్ణాదేవిపేట నుంచి కొయ్యూరుకు నేషనల్ హైవే నిర్మాణానికి ముందు బస్సు ప్రయాణం గంట ఉండేది.. ఈ రోడ్డు పనులు పూర్తి చేయడంతో 30 నిమిషాల్లోనే చేరుకోవచ్చు. అదే ప్రైవేట్ వాహనదారులైతే 20 నిమిషాల్లో వెళుతున్నారు. చింతాలమ్మ ఘాట్ రోడ్డు విశాలంగా ఉండడంతో ప్రయాణం మరింత సులభంగా ఉందంటున్నారు జనాలు. తాము వెళ్లాల్సిన ప్రాంతాలకు ప్రయాణ సమయం సగానికి తగ్గిందని

# ఏపీలో బంగారం సహా ఖరీదైన ఖనిజాలు.. ఈ జిల్లాల్లోనే ఉన్నాయి, పూర్తి వివరాలివే



అమరావతి : ఏపీలో అపార ఖనిజాలు ఉన్నాయి.. తూర్పు కనుమల్లో టంగస్టన్, గ్రాఫైట్‌తో పాటుగా ఎన్నో ఖనిజాలు ఉన్నట్లు చెబుతున్నారు. ఈ మేరకు ఏపీ మంత్రి కొల్లు రవీంద్రను ఆంధ్ర యూనివర్శిటీ ప్రొఫెసర్లు కలిసి వివరించారు. ఈ మేరకు ఈ ఖనిజాల అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. రాయలసీమలోని గనుల్లో బంగారం, టంగస్టన్, మిగిలిన మూలకాల ఉత్పత్తికి అవకాశాలు ఉన్నాయి అన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో అపార ఖనిజాలు ఉన్నాయంటున్నా రు.. ఈ మేరకు ఆంధ్రా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు వివరించారు. అమరావతి లోని సచివాలయంలో ఉన్న మంత్రి కార్యాలయంలో.. ఏయూ వర్శిటీ ప్రొఫెసర్లు యుగంధర్ రావు, శాంతారామ్ ఆధ్వర్యంలో గనులశాఖ అధికారులతో కొల్లు రవీంద్ర కీలక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఆదాయ వృద్ధి లక్ష్యంగా.. ఆయా జిల్లాల్లో ఖనిజ ఉత్పాదనకు ఉన్న అవకాశాలపై కీలకమైన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.'రాష్ట్రంలోని తూర్పు కనుమల్లో టంగస్టన్, గ్రాఫైట్‌తో పాటుగా పలు అరుదైన, విలువైన ఖనిజాలను వెలికి తీసేందుకు అవాకాశాలు ఉన్నాయని మంత్రికి వివరించారు. రాయలసీమ గనుల్లో బంగారంతో పాటు టంగస్టన్, అనుబంధ మూలకాల ఉత్పత్తికి పలు అవకాశాలున్నాయని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు గనులు అత్యంత కీలకం అన్నారు మంత్రి కొల్లు రవీంద్ర. ఈ మేరకు గనులు, ఖనిజాల అంశాల కోసం.. మైనింగ్ రంగంలో అనుభవం కలిగిన వ్యక్తులు, యూనివర్సిటీ ప్రొఫెసర్లు, సాంకేతిక నిపుణులతో కూడిన సలహామండలిని ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. అయితే కర్నూలు, అనంతపురం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో బంగారంతో పాటుగా అనుబంధ ఖనిజాలు ఉన్నట్లు గుర్తించిన సంగతి తెలిసిందే.సవరణ చట్టాలను తెలుగులోకి అనువదించేందుకు జీవో జారీ ఏపీ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన 30 సవరణ చట్టాలను తెలుగులోకి అనువదించి గెజిట్‌లో ప్రచురించేందుకు జీవోను జారీ చేశారు. ఈ మేరకు ఏపీ న్యాయశాఖ కార్యదర్శి జి ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు. వీటిల్లో ఏపీ రిజిస్ట్రేషన్ సవరణ చట్టం, ఏపీ మున్సిపల్ సవరణ చట్టం, డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ సవరణ చట్టం, ఏపీ న్యాయవాదుల సంక్షేమ నిధి సవరణ చట్టం.. తదితర చట్టాలున్నాయి. ఈ జీవోను ఆంగ్లంతో పాటు తెలుగులోనూ జారీ చేసింది. ఎంఎస్ఎంఈడీసీ సీఈవో విశ్వకు ఆప్కో ఎండీగా ప్రభుత్వం పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. తదుపరి ఆదేశాల వరకు ఈ విధుల్లో కొనసాగాలని సూచిస్తూ ఉత్తర్వులిచ్చింది.

ఏపీలో చర్చిల అనుమతులపై విచారణ ఉత్తర్వులు వెనక్కి

ఏపీలో 26 జిల్లాల్లో ఉన్న చర్చిలకు సంబంధించిన అనుమతులపై సమగ్ర విచారణ చేయాలని ఇచ్చిన ఆదేశాలను వెనక్కు తీసుకున్నారు. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఆ ఉత్తర్వుల్ని వెనక్కి తీసుకుంది. 'ఫిబ్రవరి 3న పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన ప్రసన్నకుమార్ పెద్దిరెడ్డి కమిషనర్ కార్యాలయానికి చేసిన దరఖాస్తుపై పంచాయతీలకు సంబంధించిన వ్యవహారాలు చూసే ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డీ) కె.ఆనంద్ అదే నెల 10న జిల్లా అధికారులకు పలు సూచనలు చేస్తూ మెమో జారీ చేశారు. 26 జిల్లాల్లోని పంచాయతీల పరిధిలో ఉన్న చర్చిలకు కలెక్టర్ల నుంచి అనుమతులు ఉన్నాయా లేదా అని సమగ్ర విచారణ చేయించాలని సూచించారు. అనుమతులు లేకుండా నిర్వహి స్తున్న చర్చిలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. ఈ వ్యవహారంపై వివాదం చెలరేగడంతో ఉత్తర్వులను వెనక్కి తీసుకుంటున్నాము' అని మరో మెమో జారీ చేశారు.

# ఏపీలో రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు.. అక్కడ ఏకంగా 40 డిగ్రీలు, ఈ జిల్లాల ప్రజలకు హెచ్చరిక



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో మార్చి మొదటి వారంలోనే ఎండలు, వడగాలులు అదరగొడుతున్నాయి. పలు జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాధారణం కంటే 4.5 నుంచి 2.9 డిగ్రీలకు పైగా పెరిగాయి. మొత్తంగా 72 మండలాల్లో ఈ ప్రభావం కనిపించింది. ఇవాళ 148 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ఏ, ఏ మండలాల్లో వడగాలులు వీస్తాయో వివరాలు వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు మండిపోతున్నాయి.. మార్చి మొదటి వారంలోనే వడగాలులు మంటలు పుట్టిస్తున్నాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలూ 40 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. ఈ మేరకు విపత్తుల నిర్వహణ సంస్థం కీలక ప్రకటన చేసింది. 'గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లాలో అడ్డతీగల, దేవిపట్నం,గంగవరం, రంపచోడవరం మండలాలు.. పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు మండలాల్లో తీవ్రవడగాల్పులు(05), అలాగే 143 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని'ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు.వడగాల్పులు వీచే మండలాల విషయానికి వస్తే.. 'శ్రీకాకుళం జిల్లా 11, విజయనగరం 17, పార్వతీపురం మన్యం 9,అల్లూరి సీతారామరాజు 6, కాకినాడ 2, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ5, తూర్పుగోదావరి 16, పశ్చిమగోదావరి 16, ఏలూరు 14, కృష్ణా 19, గుంటూరు 12, బాపట్ల 15, పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉంది' అని చెప్పారు.అంతేకాదు మార్చి నుంచే సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని విపత్ల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. 'ఏప్రిల్, మే నెలల్లో మరింత ప్రభావం. మార్చి నుంచి మే వరకు శ్రీసత్యసాయి, అన్నమయ్య, కడప జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగిలిన చోట్ల సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం. తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం.. మార్చిలో ఉత్తరాంధ్రలో ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగిలిన చోట్ల సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం . గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు వీలైనంత వరకు ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలి. ఎండలపై సమాచారంకు విపత్తుల సంస్థ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101. ప్రజలకు ఎప్పటికప్పుడూ వడగాల్పుల హెచ్చరిక సందేశాలు. తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి' అని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు.వేసవి కాలం ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ సూచనలు చేసింది. 'ఇంటి వాతావరణం చల్లగా ఉండేలా చూసుకోవాలి. చల్లదనం కోసం ఇంటి పైకప్పులపై తక్కువ ఖర్చుతో కూడిన వైట్ పెయింట్, కూల్ రూఫ్ టెక్నాలజీ, క్రాస్ వెంటిలేషన్, థర్మోకోల్ ఇన్సులేషన్ ను ఉపయోగించాలి. మేడపైన మొక్కలు, ఇంట్లోని మొక్కలు (ఇండోర్ ప్లాంట్స్) పెంచండి. అవి భవనాన్ని చల్లగా ఉంచుతాయి. అదేవిదంగా ఉష్ణతాపాన్ని తగ్గిస్తాయి. మధ్యాహ్నం కిటికీలు, తలుపులు మూసి, కర్టన్స్ వేసి ఉంచాలి. సాయంత్రం వేళల్లో వెంటిలేషన్ కోసం వాటిని తెరవండి' అంటూ ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ కొన్ని జాగ్రత్తల్ని సూచించింది.

# ఏపీలో కొత్త ఎయిర్‌పోర్ట్.. 2026 కంటే ముందే పూర్తి.. అసెంబ్లీలో కీలక చర్చ




అమరావతి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. ప్రతి రోజూ పలు కీలక అంశాలపై చర్చిస్తున్నారు.. తాజాగా అసెంబ్లీలో ఏపీలో కొత్త ఎయిర్‌పోర్ట్ అంశంపై చర్చ జరిగింది. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎయిర్‌పోర్ట్ అంశాన్ని ప్రస్తావించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు 2026 కంటే ముందే పూర్తవుతాయి అన్నారు. విశాఖపట్నంలో ట్రాఫిక్ అంశాన్ని ప్రస్తావించారు. ఈ మేరకు మంత్రి నారాయణ ఈ అంశంపై సమాధానం ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో కొత్త ఎయిర్‌పోర్ట్‌పై ఆసక్తికర చర్చ జరిగింది. భవిష్యత్ అవసరాలకు తగిన విధంగా ఏర్పాట్లు ఉండాలనే అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఏపీలో కీలకమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు వేగవంతం చేశారు. అయితే ఈ ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వచ్చే నాటికి విశాఖపట్నంలో మెట్రో రైలుతో పాటుగా బీచ్ రోడ్డులో ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్ హైవే, నగరంలో ఫ్లైఓవర్లు పూర్తి చేయాలని కోరారు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు. ముందుగానే ఈ ఏర్పాట్లపై ఫోకస్ పెట్టకపోతే ట్రాఫిక్ సమస్యలతో ప్రయాణికులు ఇబ్బందిపడతారన్నారు.మెట్రో, ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్ హైవే, ఫ్లైఓవర్లకు సంబంధించి ఎప్పుడు ప్రణాళికలు చేస్తారు.. భూసేకరణ జరుగుతుందా, నిర్మాణాలు ఎప్పటికి పూర్తవుతాయి అనే అంశాలపై సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు గంటా శ్రీనివాసరావు. వీటిని ముందుగానే సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఉందంటున్నారు. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో కమర్షియల్ ఆపరేషన్లు ప్రారంభమయ్యే లోగా వాటిని వీలైనంత వేగంగా పూర్తి చేయాలి అన్నారు భీమిల ఎమ్మెల్యే.'భోగాపురం అల్లూరి సీతారామరారజు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణాలు షెడ్యూల్ కంటే ముందుగానే పూర్తయ్యేలా ఉంది. విశాఖపట్నం మెట్రో రైలుకు ఈ బడ్జెట్‌లో కూడా నిధుల కేటాయించలేదు. మెట్రో ఎప్పటికి పూర్తవుతుందో కూడా తెలియడం లేదు. విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్ వరకు బీచ్ వెంట ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం ప్రతిపాదనల దశలోనే ఉంది. అంతేకాదు హైవేపై 15 చోట్ల ఫ్లైఓవర్ల నిర్మాణ పనులూ జరగడం లేదు. వీటిపై అన్ని శాఖలతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి.. కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి' అన్నారు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు.భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, విశాఖపట్నం మెట్రో, నగరంలో ట్రాఫిక్ వంటి అంశాలపై మంత్రి నారాయణ స్పందించారు. విశాఖపట్నంలో ట్రాఫిక్ సమస్యల్ని పరిష్కరించేందుకు గాజువాక నుంచి భోగాపురం వరకు 34.6 కిలో మీటర్ల మెట్రోను ప్రతిపాదించిన విషయాన్ని ప్రతిపాదించామన్నారు. కేంద్రంతో త్వరలోనే మంజూరు చేయించుకుంటామన్నారు. విశాఖపట్నంలో మెట్రో రైలు ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి నాలుగేళ్లు పడుతుందంటున్నారు. ఏహెచ్ 45 రోడ్డుపై రద్దీ తగ్గించేందుకు 15 రోడ్లను అంతర్గతంగా రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. 'ఈ ఏహెచ్-45 నుంచి ఎన్‌హెచ్-16కు వెళ్లేందుకు ఆరు రోడ్లను ప్రతిపాదించామని, వీటిని ఏడాదిన్నర కాలంలో పూర్తి చేస్తాం' అన్నారు మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ.భోగాపురం ఎయిర్‌పోర్టు రోడ్లపై అసెంబ్లీలో చర్చ జరుగుతున్న సమయంలో ఎమ్మెల్యేలు గంటా, విష్ణుకుమార్ రాజు, వెలగపూడిల ప్రశ్నలకు మంత్రి నారాయణ స్పందించారు.. సమస్యల్ని పరిష్కరిస్తామన్నారు. వెంటనే స్పందించిన అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు.. 'మీరూ, మీరూ వియ్యంకులు మంత్రి నారాయణతో మాట్లాడొచ్చు కదా' అన్నారు.

రాయల్ జర్నలిజం

ROYAL JOURNLISAM

# మహా కుంభమేళాతో రూ. 30 కోట్లు సంపాదించిన కుటుంబం- సీఎం యోగి వెల్లడి



న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్ ప్రయాగ్ రాజ్ లో అత్యంత వైభవంగా మహా కుంభమేళా ఉత్సవం జరిగింది. సంక్రాంతితో మొదలైన ఈ ఘట్టం శివరాత్రికి ముగిసింది. ప్రపంచం నలుమూలల నుంచి పేద, ధనిక అనే తేడా లేకుండా కోట్లాది మంది భక్తులు తరలివచ్చి త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు జరిగిన ఈ కుంభమేళా ద్వారా ఎంతోమంది ఆర్థికంగా లాభపడ్డారు. ఛాయ్, సమోసా, స్నాక్స్, పూజా సామాగ్రి, చివరకు కొందరు బ్రష్ చేసుకోవటానికి అవసరమైన వేపపుల్లలు కూడా విక్రయించారు. ఇలా రకరకాల వ్యాపారాల ద్వారా ప్రజలు డబ్బు సంపాదించారు. ఈ క్రమంలోనే ఓ కుటుంబం కుంభమేళ కాలంలో ఏకంగా రూ.30 కోట్లు సంపాదించిందట..ఇదేదో కట్టుకథ అనుకుంటే పొరపాటే.. ఎందుకంటే.. ఈ విషయాన్ని స్వయంగా యూపీ సీఎం యోగా ఆదిత్యనాథ్ వెల్లడించారు.మహా కుంభమేళా సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లో పడవలు నడిపేవారు దోపిడీకి గురయ్యారని సమాజ్‌వాదీ పార్టీ చేసిన ఆరోపణలపై సీఎం యోగి స్పందించారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా యోగి మాట్లాడుతూ.. ఓ కుటుంబానికి 130 పడవలు ఉన్నాయని ఒక్కో పడవతో రోజుకు గరిష్ఠంగా రూ. 52 వేల వరకు సంపాదించారని తెలిపారు. అంటే 45 రోజుల్లో ఒక్కో పడవతో రూ. 23 లక్షల చొప్పున సంపాదించారని చెప్పారు. మొత్తంగా 130 పడవలతో రూ.30 కోట్ల వరకు ఆర్జించినట్టు సీఎం యోగి వివరించారు.45 రోజుల పాటు సాగిన ఈ మహా కుంభమేళాను ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా నిర్వహించామని సీఎం యోగి స్పష్టం చేశారు. 45 రోజుల్లో ఒక్క నేరం కూడా జరగలేదన్నారు. కుంభమేళా నిర్వహణ కోసం ప్రభుత్వం రూ. 7,500 కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. దాదాపు రూ. 3 లక్షల కోట్ల వ్యాపారం జరిగిందని వివరించారు.

# దేవతనా.. లేక ఆత్మనా..?



అమరావతి : ఆ కాలనీలో మంటలు చెలరేగుతున్నాయి.. ఒకటి కాదు.. రెండు కాదు.. గత మూడు నెలలుగా అంతు చిక్కని మంటలతో ఆందోళన చెందుతున్నారు ఆ ప్రాంతవాసులుఔ% అంత బాగానే ఉన్న ఈ ప్రాంతంలో అగ్గి టెన్షన్ పుట్టిస్తుండటం సంచలనంగా మారింది.. కాలనీలో అకస్మాత్తుగా మంటలు ఎందుకు వస్తున్నాయో అర్థం కావడం లేదు.. పై కప్పు నుంచి మంటలు వస్తుండటం.. కాలనీ వాసులు వెంటనే ఆర్పేస్తుండటం కలకలం రేపుతోంది.. ఇలా తరచుగా మంటలు రావడంతో స్థానికులు పరుగులు తీస్తున్నారు..ఈ మంటల బాధ నుంచి విముక్తి కల్పించాలని కోరుతున్నారు. వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లోని మార్కండేయ కాలనీలో మంటలు ఎందుకు వస్తున్నాయో.. ఎవరికి అర్థం కావడం లేదు.రాత్రి, పగలు తేడా లేకుండా నిప్పుల వర్షం కురుస్తోంది. ఈ మంటలకు కారణం ఓ దేవత పనేనని భూత వైద్యుడు చెప్పడంతో ఆ ప్రాంతంలో బోనాలు చేసి, గట్టు మైసమ్మను ఆలయాన్ని ప్రతిష్టించారు ఆ కాళీవాసులు.. అయితే కొద్ది రోజులపాటు మంటలు బంద్ కావడంతో అంతా ఊపిరి పిలుచుకున్నారు. తిరిగి యధావిధిగా మంటలు చెలరేగి, ఆ కాలనీలోని గుడిసెలను మంటలు అంటుకోవడంతో ఏం చేయాలో అర్ధకావడం లేదు.. దీంతో కూలి పనులకు సైతం వెళ్లకుండా.. ఏ వైపు నుంచి మంటలు అంటుకుంటాయోనని ఇంటి చుట్టూ కాపలాకాస్తున్నారు స్థానికులు.. అయితే తమకు సీసీ కెమెరాలు పెట్టుకునే స్తోమత లేకపోవడంతో తమ ఇంట్లో ఉన్న వృద్ధులను ఇంటి చుట్టూ 24 గంటలు కాపలా పెట్టి తమ ఇళ్లను, ఇంటి సామాగ్రిని కాపాడుకుంటున్నామని కాలనీ వాసులు చెబుతున్నారు.అయితే రాత్రి, పగలు తేడా లేకుండా ఈ మంటలు రావడానికి కారణం ఈ ప్రాంతంలో ఒక ఆత్మ తిరుగుతూ ఉందని ఓ వ్యక్తి చెప్పడంతో కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. ఇదంతా ఆ ఆత్మ చేస్తున్న పనేనని, ఈ మంటలకు కారణం ఆ ఆత్మేనని.. తాను ప్రత్యేక్షంగా చూశానంటూ అతను చెప్పడంతో జనం భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తమ సమస్యకు పరిష్కారం చూపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# హైదరాబాద్ వాసులకు అలర్ట్.. ఇంటి ముందు అలాంటివి చేస్తే ఫైన్ కట్టాల్సిందే..!




హైదరాబాద్ : నగరవాసులకు అలర్ట్. ఇంటి ముందు వాహనాలను పార్క్ చేసి మంచి నీటితో కడిగితే ఫైన్ కట్టాల్సిందే. తాజాగా జూబ్లీహిల్స్‌లో ఓ వ్యక్తి ఇంటి ముందు బైక్ వాష్ చేయగా.. అతడికి రూ.1000 ఫైన్ విధించారు. ఎండాకాలంలో వాటర్ కొరత ఉంటుందని.. నీటిని వృథా చేస్తే ఇక నుంచి కఠిన చర్యలు తీసుకుంటామని జలమండలి అధికారులు హెచ్చరించారు.హైదరాబాద్ నగరంలో సమ్మర్ టెన్షన్ మొదలైంది. ఎండాకాలం వచ్చిందంటే చాలు చాలా ప్రాంతాల్లో తీవ్ర నీటి ఎద్దడి ఉంటుంది. భూగర్భ జలాలు అడుగంటి పోవటంతో బోర్ వాటర్ వచ్చే పరిస్థితి ఉండదు. దీంతో జీహెచ్‌ఎంసీ సరఫరా చేసే నీరు, ట్యాంకర్లపైనే ఆధారపడాల్సిన పరిస్థితి. ఇప్పటికే నగరంలోని పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి మొదలు కాగా.. ట్యాంకర్లతో నీటిని తెప్పించుకుంటున్నారు. అయితే కొందరు వాటర్ బోర్డు సరఫరా చేసే జలాలను దుర్వినియోగం చేస్తున్నాడు. ఇండ్ల ముందు బైకులు, కార్లు కడకటంతో పాటుగా.. ఇంటి పరిసరాలను కూడా వాటర్ పైప్‌తో క్లీన్ చేస్తుంటారు. ఈ నేపథ్యంలో జలమండలి, జీహెచ్‌ఎంసీ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇక నుంచి అలా చేస్తే ఫైన్ కట్టాల్సింది. తాజాగా.. హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి అధికారులు ఫైన్ విధించారు.జూబ్లీహిల్స్ న్యాయవిహార్ రహదారి రోడ్ నంబర్ 78లో బైకును శుభ్రం చేస్తూ.. రోడ్డుపైకి వృథాగా నీటిని వదులుతున్న అంశాన్ని జలమండలి ఎండీ కె.అశోక్ రెడ్డి ఆ దారిలో వెళ్తూ గుర్తించారు. వెంటనే స్థానిక అధికారులను ఆయన అప్రమత్తం చేశారు. దీంతో అక్కడికి చేరుకున్న జలమండలి అధికారులు నీటిని వృథా చేయడం తగదని బైక్ కడుగుతున్న వ్యక్తికి సూచించారు. మొదటిసారి కావడంతో నోటీసులు ఇచ్చి రూ.1000 ఫైన్ విధించారు. నీటిని వృథా చేయొద్దని ప్రజలకు సూచిం చారు .హైదరాబాద్ నగరంలో తాగునీటి వృథా, దుర్వినియోగంపై జలమండలి కొరడా ఝుళిపిస్తోందని అధికారులు తెలిపారు. వేసవిలో నీటి సరఫరా డిమాండ్ ఎక్కువగా ఉంటుందని.. దానికి తోడు భూగర్భజలాలు వేగంగా పడిపోతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో నీటిని ఎవరైనా వృథా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అంటున్నారు. ఇష్టారీతిన ఇండ్ల ముందు వాహనాలు పార్క్ చేసి వాటిని కడిగితే ఫైన్లు విధిస్తామని అంటున్నారు.ఇలా వాహనాలను, ఇంటి పరిసరాలను తాగునీటితో కడుగుతూ రోడ్లపైకి నీరు వదిలేతే ప్రజలు ఫోటోలు తీసి జీహెచ్‌ఎంసీ లేదా జలమండలికి పంపాలని సూచిస్తున్నారు. ఆ ఫోటోల ఆధారంగా ఫైన్ విధిస్తామని.. రెండోసారి కూడా అలాంటి చర్యలకే పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని అంటున్నారు. కాలనీ వాసులు, సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆ అంశంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కాలనీ మీటింగ్‌ల్లో అవగాహన కల్పించాలని సూచిస్తున్నారు.

# తెలంగాణలో సత్తా చాటుతున్న బీజేపీ.. 2 ఎమ్మెల్సీ స్థానాలు కైవసం.. కమలదళంలో ఫుల్ జోష్..



హైదరాబాద్ : తెలంగాణలో బీజేపీ అనుకున్నది సాధిస్తోంది. రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కమలదళం.. జరుగుతున్న అన్ని ఎన్నికల్లోనూ సత్తా చాటుతోంది. లేటెస్ట్‌గా మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిని గెలుచుకుని దూకుడుగా ముందుకు సాగుతోంది. కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య తొలి ప్రాధాన్యత ఓట్లతోనే విజయం సాధించారు.. అలాగే.. ఉత్కంఠభరితంగా సాగిన కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి అంజి రెడ్డి సూపర్ విక్టరీ సాధించారు. ఒకరకంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ని మించి రిజల్ట్ రాబట్టింది కమలం పార్టీ.. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో తెలంగాణలో బీజేపీ పట్టు మరింతగా పెరిగింది. ఈ ఎన్నికలు జరిగిన 6 లోక్‌సభ స్థానాలు, 42 అసెంబ్లీ నియోజకవర్గాలు, 13 జిల్లాలు, 217 మండలాల్లో బీజేపీ హవా స్పష్టంగా కనిపించింది.

బీజేపీ విజయాల్లో కీలకంగా కిషన్ రెడ్డి

బీజేపీ కీలక విజయాల్లో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాత్ర అత్యంత కీలకమనే చెప్పాలి. సాధారణంగా గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలను పార్టీ అగ్రనేతలు అంత సీరియస్‌గా తీసుకోరు. కానీ ఇందుకు భిన్నంగా కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోయారు. ఈ ఎన్నికల్లో ఓటర్లుగా ఉన్న పట్టభద్రులు, టీచర్లతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. జిల్లాలు, చిన్న స్థాయి పట్టణాల్లో కూడా విస్తృతంగా పర్యటించి అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఓటర్లను ప్రత్యక్షంగా కలిశారు. సాధ్యమైనన్నీ ఎక్కువసార్లు ఓటర్లను కలవాలని పార్టీ కేడర్‌కు సూచించారు. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో ఉన్న నేతలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగారు. ఆ రకంగా బీజేపీకి కీలక విజయాలు దక్కేలా చేశారు.

పార్లమెంట్ ఎన్నికల్లో అద్భుతమైన ఫలితాలు

అసెంబ్లీ ఎన్నికల తరువాత తెలంగాణలో బీజేపీ బలం పుంజుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు సాధించకపోయినా.. ఆ తరువాత ఆరు నెలల గ్యాప్‌లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ దుమ్మురేపింది. అధికార పార్టీతో సమానంగా 8 స్థానాలు గెలుచుకుంది. బీజేపీ ఈ స్థాయిలో సీట్లు సాధించడం సాధారణ విషయం కాదు. ఈ విజయంలోనూ కిషన్ రెడ్డి పాత్ర కీలకమనే చెప్పాలి. ఓ వైపు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్‌లో ప్రచారం చేపడుతూనేఔ% ఇతర నియోజకవర్గాల్లోనూ ప్రచారం చేపట్టారు. అధికార పార్టీకి ధీటుగా ఫలితాలు సాధించడంలో సక్సెస్ అయ్యారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం మరింత బాధ్యత పెంచిందన్న కిషన్‌రెడ్డి.. రాబోయే రోజుల్లో తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతామన్నారు.

స్థానిక సంస్థల్లో సత్తా చాటాలని ప్రణాళికలు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం తరువాత బీజేపీలో జోష్ మరింతగా పెరిగింది. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ మంచి ఫలితాలు సాధించాలని భావిస్తున్న కమలదళం.. ఆ దిశగా ఇప్పటికే వ్యూహాలు సిద్ధం చేసుకుంటోంది. క్షేత్రస్థాయిలో బలపడటం ద్వారా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయానికి బాటలు వేసుకోవాలని భావిస్తోంది.

అభినందించిన ప్రధాని మోదీ..

తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. మల్క కొమరయ్య, అంజిరెడ్డిని ప్రధాని మోదీ అభినందించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా నిలిచిన ప్రజతకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలతో మమేకమై పనిచేస్తున్న తమ పార్టీ కార్యకర్తలను చూసి గర్విస్తున్నానంటూ పేర్కొన్నారు. అలాగే.. ఏపీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్డీయే అభ్యర్థులకు కూడా మోదీ అభినందనలు తెలిపారు.

# తెలంగాణలో 'లెన్స్‌కార్ట్' భారీగా పెట్టుబడి.. ఈ ఏరియాలోనే పరిశ్రమ, 1600 మందికి ఉద్యోగాలు




హైదరాబాద్: ప్రపంచంలోనే అతిపెద్ద కళ్లద్దాల సంస్థల్లో ఒకటైన లెన్స్‌కార్ట్ తెలంగాణలో భారీ పెట్టుబడి పెట్టనుంది. హైదరాబాద్ శివారు తుక్కుగూడలో రూ.1500 కోట్లతో ప్లాంటు ఏర్పాటు చేస్తున్నారు. ఈ పరిశ్రమ ద్వారా 1600 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. ఇక్కడ ఉత్పత్తి చేసే ఉత్పత్తులను దేశ విదేశాలకు ఎగుమతి చేయను న్నారు. తెలంగాణలో ఇప్పటికే అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలకు పెట్టుబడులు పెట్టాయి. మరికొన్ని సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నారు. మరీ ముఖ్యంగా హైదరాబాద్ దాని శివారు ప్రాంతాల్లో ఇన్వెస్ట్‌మెంట్ పెట్టేందుకు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపిస్తున్నారు. మౌళిక వసతులు, ప్రభుత్వాల సహకారం ఉండటంతో పెట్టుబడులకు ముందుకొస్తున్నారు. తాజాగా.. మరో అంతర్జాతీయ సంస్థ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు రెడీ అయింది. ప్రపంచంలోనే బ్రాండెడ్ కళ్లద్దాల సంస్థల్లో ఒకటిగా పేరొందిన 'లెన్స్‌కార్ట్' భారీ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. హైదరాబాద్ శివారులోని తుక్కుగూడ నాన్‌సెజ్ జనరల్ పార్కులో ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది.రూ.1,500 కోట్ల భారీ పెట్టుబడితో ఈ సంస్థను నెలకొల్పనున్నారు. ఇక్కడ కళ్లజోళ్లు, ఇతర అనుబంధ ఉత్పత్తులను తయారు చేయనున్నారు. ఈ కేంద్రం ద్వారా సుమారు 1,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పరిశ్రమల శాఖ అంచనా వేస్తోంది. గతేడాది డిసెంబరు 8న లెన్స్‌కార్ట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, తెలంగాణ సర్కార్‌కు మధ్య ఈ పెట్టుబడికి సంబంధించిన ఎంవోయూ కుదిరింది. ఇందులో భాగంగానే ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నేడు పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేశారు. కాగా, ప్రపంచంలోనే లెన్స్ కార్ట్ సంస్థ అతి పెద్ద కళ్లద్దాలు, ఇతర అనుబంధ ఉత్పత్తుల తయారు చేస్తుంది. అందుకు సంబంధి ంచిన కేంద్రాన్ని తెలంగాణలో ఏర్పాటు చేస్తోంది.ప్రస్తుతం మనదేశంలో రాజస్థాన్‌లో ఈ సంస్థ ఒక అధునాతన తయారీ యూనిట్‌ను రన్ చేస్తోంది. తెలంగాణలో నెలకొల్పనున్న ప్లాంట్ ప్రపంచంలోనే అతిపెద్దది కానుంది. ఇది భారతదేశ తయారీ రంగంలోనే మైలురాయిగా నిలుస్తుందని పరిశ్రమల శాఖ చెబుతోంది. రానున్న రెండేళ్ల లోపు దీని నిర్మాణాన్ని పూర్తి చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నారు. నాలుగేళ్లలో పూర్తిస్థాయి ఉత్పత్తులను తయారుచేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. లేటెస్ట్ టెక్నాలజీ ఉపయోగించి ప్రపంచస్థాయిలో ఈ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ తయారు చేసే ఉత్పత్తులను ఇండియాలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకూ ఎగుమతి చేయనున్నారు.ప్రస్తుతం లెన్స్‌కార్ట్ తమ కళ్లజోళ్ల ఉత్పత్తులను తైవాన్, ఇండోనేసియా, ఫిలిప్పీన్స్, జపాన్, సింగపూర్, థాయిలాండ్, మలేసియా, సౌదీ అరేబియా, వియత్నాం, యూఏఈ తదితర దేశాలకు అధికంగా ఎగుమతి చేస్తోంది. కొత్తగా తుక్కుగూడలో ఏర్పాటు చేసే మెగా ప్లాంట్ అందుబాటులోకి వచ్చాక లెన్స్‌కార్ట్ ప్రపంచ పరిధి మరింత విస్తరించనుందని పరిశ్రమల శాఖ చెబుతోంది.

# 12 years in America... couldn't find a job in India

After spending over a decade in the United States, an Indian software developer with a master's degree from the University of Michigan is facing challenges in securing employment within India's IT sector. Despite his extensive experience as a full-stack developer, his lack of familiarity with the latest cloud technologies such as Docker and Kubernetes is proving to be a significant barrier. The decision to move back to India was driven by his desire to be closer to his aging parents and to provide care for his unwell mother. Despite his efforts over the last six months, only one job interview has come his way, which did not result in employment.The developer's struggle was brought to light on a Reddit post, garnering empathy and advice from the online community. The consensus among commenters was that there is a clear need for him to update his skill set to align with current IT industry requirements. Suggestions ranged from taking on freelance projects and seeking remote work opportunities to leveraging networks within Indian technology firms and considering employment at startups. Some even recommended he explore the possibility of transferring to his American employer's Indian branch or reconnect with former colleagues to improve his job prospects.Experts in the career field echo the sentiment that staying abreast of technological advancements and actively expanding professional networks is essential for enhancing employability in India's competitive IT landscape. They emphasize the importance of adaptability and continuous learning as key to overcoming such hurdles. The advice to engage more deeply with the industry through various means highlights a pathway forward for the engineer, suggesting that with the right strategies, he can bridge the gap between his current skills and the demands of the job market.Despite the setbacks, the support from the Reddit community underscores the value of the developer's prior experience and suggests a hopeful outlook for his career transition back to India. By focusing on skill development and networking, he can navigate the challenges of re-entering the Indian IT industry and secure a position that leverages his extensive background in software development.

# "USCIS Targets OPT Students Amid Fraud Crackdown, Risk of Deportation"



....In a recent development, former international students in the United States, particularly those engaged in Optional Practical Training (OPT) programs or currently employed, are facing severe challenges due to a shift in policy enforcement by the U.S. Citizenship and Immigration Services (USCIS). A new directive, known as the 'Issue of Notice to Appear' policy by the USCIS, has put these students at risk of deportation. This initiative, part of the Department of Homeland Security (DHS), involves the issuance of notices based on undisclosed fraud investigations, potentially leading to arrest and detention. Students are being clandestinely accused of fraud related to the OPT program, marking a significant escalation in the scrutiny of international students' employment practices.The crux of the issue lies in the operation of certain companies that target recent graduates for consulting positions, specifically aiming at those holding OPT status. These entities offer employment that purportedly requires further training, for which the students are charged. Unfortunately, the quality of this training is subpar, and often, the promised projects that are crucial for fulfilling the OPT's work experience criteria are non-existent. Consequently, students find themselves in a predicament where their professional engagements are merely nominal, forcing them to pursue part-time jobs elsewhere to support themselves. This deceptive practice not only undermines the integrity of the OPT program but also places the affected students in a precarious position with immigration authorities.Despite the lack of public warnings from the DHS about these fraudulent schemes, actions are being taken against the companies involved. Through raids and investigations, DHS is collecting information on employees, including students enrolled in the OPT program. This data is then cross-referenced with existing records to identify individuals potentially involved in these scams. This secretive approach by the DHS and USCIS in labeling students as fraudsters without their knowledge has led to heightened anxiety and uncertainty among the international student community.Given these alarming circumstances, immigration analysts are urging the affected students to proactively seek legal assistance. They recommend that students approach USCIS to clarify their situations and, if possible, have their names removed from the implicated lists through a legal process. This advice underscores the importance of addressing the issue head-on, as ignoring the situation could result in severe legal and immigration consequences.In light of these developments, it's clear that international students, particularly those from India, who are pursuing or have completed their OPT in the U.S., are navigating a precarious landscape. With the DHS and USCIS intensifying their efforts to clamp down on OPT-related fraud, the need for vigilance and proactive measures has never been more critical. The community is encouraged to stay informed and seek reputable legal guidance to navigate these challenges effectively.

# India Introduces New Passport Rules for Birth Proof and Documentation




The Indian government has introduced changes to the passport application process, mandating that individuals born after September 30, 2023, exclusively use their birth certificate as proof of date of birth. This certificate must be issued by an authorized body such as the Registrar of Births and Deaths or the Municipal Corporation. This is part of the recent amendments to the Passport Rules of 1980, detailed in a notification released earlier this week. The revised regulations are set to be implemented following their publication in the official gazette.For those born before October 1, 2023, a variety of documents can serve as proof of birth. These include not only the birth certificate from a recognized authority but also other documents like a transfer or school leaving certificate, a policy bond from life insurance corporations, and even a driving license, among others. For government employees or retirees, an extract from their service record or pension order, appropriately attested, is acceptable. Additionally, Aadhaar Cards, PAN Cards, and Election Photo Identity Cards are among the documents that the Indian government accepts as proof of date of birth for passport applications.Apart from proving one's date of birth, applicants must also provide proof of address. This can be done through utility bills such as water or electricity bills, income tax assessment orders, or even a spouse's passport copy, provided it includes the applicant's name and the addresses match. For minors, a parent's passport copy can be submitted. Moreover, a declaration from the head of an orphanage or child care home is valid for those without standard proof of date of birth. The use of an Aadhaar Card is encouraged as it can speed up the passport application process.The process of obtaining an Indian passport requires applicants to submit specific documents to verify both their date of birth and address. For individuals applying for a passport who were born on or before September 30, 2023, the list of acceptable documents is extensive. It includes educational certificates, insurance policy documents, government service records, and various identity cards issued by state and central government bodies. For proof of address, documents like a rent agreement, bank account passbook, and certificates from employers of reputed companies are valid.This update to the Passport Rules of 1980 signifies the Indian government's effort to streamline the passport application process and ensure the authenticity of applicants' information. By requiring a birth certificate for those born after a certain date and providing a comprehensive list of alternative documents for others, the government aims to facilitate a smoother application process while maintaining security and verification standards.

# Father Kills Daughter Over Love Affair in Anantapur Tragedy




On March 1, in a harrowing incident that shook the Kasapuram village of Anantapur, T Ramanjaneyulu, a 55-year-old man, took the life of his 20-year-old daughter, T Bharati, in a brutal act sparked by her love affair. Police reports reveal that Ramanjaneyulu, unable to accept his daughter's relationship, resorted to hanging her in an isolated location around 1 pm. To further conceal the crime, he drenched her body in petrol and set it on fire, aiming for complete immolation. This act of violence highlights the extreme measures taken by a father against his daughter's defiance and love life.The tragedy unfolds further details about Bharati and her relationship. Described as deeply in love, Bharati had been with her boyfriend for five years, a relationship that faced strong opposition from both families. Despite the disapproval, Bharati, who was pursuing her graduation in Kurnool, and her boyfriend, a fellow student in Hyderabad, continued their relationship. Bharati's commitment to her love was so profound that she had once threatened to end her life over it. Her refusal to end the affair and her threats of suicide reportedly pushed her father over the edge, leading to the fateful day in Kasapuram.Bharati's background paints a picture of a young woman with promise and expectations placed upon her. Among four daughters, she stood out as the only one who pursued higher education. Her parents, especially her father, had high hopes for her future, seeing her education as a beacon of success for the family. Unfortunately, her aspirations and her family's dreams were cut short in the most tragic manner.In the aftermath of Bharati's death, Ramanjaneyulu surrendered to the authorities, prompting police action. The police are now proceeding with legal actions against him under BNS Section 103, signifying the gravity of the crime committed. This incident not only sheds light on the fatal consequences of familial disputes over personal choices but also underscores the societal pressures and expectations that can lead to such extreme outcomes.Conclusively, the loss of Bharati is a grim reminder of the complexities surrounding family dynamics, love, and societal norms. It raises critical questions about autonomy, love, and the lengths to which familial disapproval can tragically lead. As the legal process unfolds, it serves as a stark instance of how deeply personal decisions can result in irreversible actions and loss.

# Rising Costs Prompt Reconsideration of Military Aircraft for Deportations



Amid increasing costs, U.S. President Donald Trump's strict policies on deporting illegal immigrants using military aircraft are being reconsidered. It has been reported that sending migrants back to their countries on these planes is significantly more expensive compared to other methods. Officials are now questioning the necessity of employing combat aircraft for these operations, pointing towards the financial strain it places on the country's budget.The practice of deporting illegal immigrants on special planes has led to a considerable financial burden, as highlighted by recent reports. The U.S. has been actively transporting individuals back to nations like Guatemala, Peru, and Honduras, among others. However, the expense involved in using military aircraft for these operations is becoming a point of concern. For example, the cost of sending one person to Guatemala is estimated at $4,675, which is substantially higher than the standard flight ticket price of $853.Comparing the costs between military and chartered flights reveals a stark difference. While ICE chartered aircraft operate at a cost of $17,000 per hour, translating to about $630 per person, the expenditure for military planes, specifically the C-17, escalates to $28,500 per hour. This significant increase in costs is prompting officials to reconsider the use of combat aircraft for future deportations. No planes are currently scheduled for this purpose, following a deportation flight that took place on March 1. Officials suggest that the pause in utilizing military planes for deporting illegal immigrants could either be extended or become a permanent decision.As the debate over the financial implications of using military aircraft continues, it has come to light that the costs mentioned are solely for flights to Guatemala. Should these operations extend to other countries, such as India, the expenses would rise even further. To date, Indian migrants have been deported on three occasions using these costly methods. This situation underscores the need for a reassessment of the deportation strategy, particularly in terms of its economic viability.In conclusion, the U.S. is at a crossroads concerning its approach to deporting illegal immigrants. The high costs associated with using military planes for these operations are leading to a reevaluation of their necessity. As officials weigh the financial implications against the intended outcomes, the future of this deportation method remains uncertain.

## Telangana Student Shot and Killed in Milwaukee Tragedy

....In a tragic incident, a 27-year-old student from Telangana, Praveen Gampa, lost his life in Milwaukee, Wisconsin. He was shot by unknown assailants while at a beach close to his residence. Despite efforts to save him, Praveen succumbed to his injuries before he could receive medical attention. Hailing from Keshampet in the Rangareddy district, Praveen was in the United States pursuing a master's degree and worked part-time at a nearby store to support his studies. His family has been notified about the heartbreaking event.Praveen's journey to the United States was driven by his ambition to attain higher education. He enrolled in a master's program and balanced his academic responsibilities with a part-time job, illustrating his dedication and hard work. Unfortunately, his dreams were cut short in an unforeseen and violent act that not only ended his life but also left his family and friends in deep sorrow. The beach near his place of residence, usually a place of relaxation and peace, became the scene of this tragic incident.The loss of Praveen Gampa has resonated deeply within the community, highlighting the unpredictable nature of life and the risk of violence that individuals may face, even when pursuing their dreams abroad. This incident has left his loved ones and the wider community in mourning, as they struggle to come to terms with the senseless loss of a young life full of potential.

# Five Arrested in $237K LCBO Theft Operation in Ontario



Investigators in Ontario, Canada, have apprehended five men linked to a significant theft operation targeting the Liquor Control Board of Ontario (LCBO). This crime ring is accused of orchestrating thefts at 50 LCBO outlets from August 2024 to February 2025, accumulating stolen goods valued at an impressive $237,738.95. The individuals, caught on surveillance, are believed to be in their twenties. However, the police have yet to disclose the specific amounts stolen by each person. The method of operation involved a few members distracting the staff while others slipped into restricted areas to pilfer bottles of liquor, showcasing a high level of coordination and planning.The individuals charged in connection with these thefts are Anuj Kumar, 25; Simarpeet Singh, 29; Sharndeep Singh, 25; Simranjeet Singh, 24, who is also facing a charge for Breach of Release Order; and Prabhpreet Singh, 29, from Caledon, charged with Break and Enter. Each of them faces a charge of Theft Over $5000, and three among them have additional charges for break-and-enter and conspiring to commit an indictable offence. This operation stands out for targeting liquor, a less common objective in large-scale heists, indicating a unique approach by the perpetrators.The investigation remains active, with two more suspects, Jagshir Singh, 28, and Punit Sehjra, 25, still at large. Police are determined to continue their efforts until all involved are held accountable. Deputy Chief Marc Andrews of the Peel Regional Police lauded the investigative work, stating, "These arrests send a strong message to criminals." The involvement of young individuals in such an extensive criminal endeavor has taken many by surprise, underlining the determined efforts by law enforcement to tackle and dismantle organized theft rings effectively.The extensive nature of the theft, involving multiple locations and a significant amount of stolen liquor, highlights the sophistication and coordination among the individuals involved. The police's ongoing pursuit of those still wanted underscores their commitment to justice and the prevention of future thefts. As the case progresses, additional charges may be forthcoming, reflecting the seriousness with which authorities are addressing this incident.

# Florida Nurse Attacked by Patient with Racial Motive, Faces Severe Injuries

hands of Stephen Eric Scantilberry, a 33-year-old patient, within the confines of the psychiatric ward at Palms West Hospital in Florida, USA. The assault, which took place on February 18, only became widely known after some time had passed. Following the incident, Lal was urgently flown to another facility due to the gravity of her wounds. In response, law enforcement swiftly apprehended Scantilberry, initiating legal proceedings against him. The case took a significant turn when evidence was introduced in court, suggesting Scantilberry's animosity towards individuals of Indian heritage. This led the presiding judge to declare him a threat to public safety. The injuries Lal sustained were severe, including facial fractures, and there's a looming threat of her losing her vision.In the courtroom, the prosecution brought forward multiple pieces of evidence highlighting Scantilberry's criminal tendencies and his specific disdain for the Indian community. This accumulation of proof painted a disturbing picture of the assailant's mindset and behavioral patterns. The judge's acknowledgment of Scantilberry's societal danger underscored the severity of the situation, aligning with the evidence presented that showcased his deep-seated biases.



It's a chilling reminder of the potential threat posed by individuals harboring such prejudices, especially when they act on them in violent ways.In light of the attack, the local police force took decisive action, not only by detaining Scantilberry but also by charging him with the assault on Lal. Their investigation into the matter revealed the extent of Lal's injuries, which were significant enough to necessitate her airlift to a different hospital. This prompt response by the hospital authorities and law enforcement underscores the seriousness with which such incidents are treated, especially when they involve healthcare professionals within their work environment.This brutal assault on a healthcare worker, particularly one serving in the challenging environment of a psychiatric ward, raises concerns about the safety and security measures in place in such settings. The incident brings to the forefront the risks that nurses and other healthcare professionals face, especially from patients with unstable mental health conditions. It also highlights the need for stringent security protocols and support mechanisms to protect those who dedicate themselves to caring for the most vulnerable sections of the population.The attack on Leela Lal is a stark reminder of the dangers healthcare workers often face, particularly in settings like psychiatric wards where the risk of violence can be higher. It underscores the importance of ensuring robust security measures and support systems are in place to protect these individuals as they perform their critical duties. Furthermore, the case sheds light on the broader issues of racial hatred and violence, raising questions about societal attitudes and the need for greater understanding and tolerance.In conclusion, the assault on Nurse Lal not only highlights the risks faced by healthcare professionals but also brings to the surface deeper societal issues that need addressing. The legal proceedings against Scantilberry will hopefully serve as a deterrent to such acts of violence and hatred, ensuring a safer working environment for healthcare workers and a more inclusive society for all.










# ఫైనల్‌కు ముందు టీమిండియాకు భారీ షాక్..గాయంతో స్టార్ ప్లేయర్ అవుట్..?



ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా ఫైనల్‌కు దూసుకెళ్లిన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి సెమీ ఫైనల్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. నాలుగు వికెట్ల తేడాతో భారత జట్టు విజయాన్ని అందుకుంది. తద్వారా ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో ఫైనల్‌కు చేరిన తొలి జట్టుగా టీమిండియా నిలిచింది.ఆస్ట్రేలియా విధించిన 265 పరుగుల లక్ష్యాన్ని భారత జట్టు సునాయాసంగా ఛేదించింది. ఛేజింగ్ మాస్టర్ కింగ్ కోహ్లీ మరోసారి రాణించడంతో ఆస్ట్రేలియాపై టీమిండియా ఘన విజయం సాధించింది. మరో వైపు రెండో ఫైనల్‌లో సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు తలపడగా, కివీస్ జట్టు విజయాన్ని అందుకుని ఫైనల్‌కు చేరుకుంది.దీంతో ఆదివారం టీమిండియాతో న్యూజిలాండ్ ఫైనల్‌లో తలపడనుంది.ఇదిలా ఉంటే ఫైనల్‌కు ముందు టీమిండియాకు బిగ్ షాక్ తగిలేలా కనిపిస్తోంది. స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యాకు గాయం అయినట్టు తెలుస్తోంది. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యాకు గాయం అయింది. హార్దిక్ పాండ్యా బ్యాటింగ్ చేస్తోన్న సమయంలో కాలుకు గాయం అయింది. హార్దిక్ పరుగు తీయడానికి ప్రయత్నిస్తూ గాయపడ్డాడు. హార్దిక్ వెంటనే తన క్రీజులోకి తిరిగి వచ్చినప్పుడు కాలు ఇబ్బందిపెట్టినట్లు కనిపించింది.ఆ తర్వాత హార్దిక్ పరుగులు సాధించడంలో కొంత ఇబ్బంది పడినట్టు కనిపించాడు.అయితే ఆ తర్వాత అద్భుతమైన సిక్స్‌లతో మ్యాచ్‌ను ఇండియా వైపు తిప్పడంలో కీలక పాత్ర పోషించాడు.గతంలో హార్దిక్ చీలమండ గాయంతో బాధపడ్డాడు. ఇప్పుడు అది మళ్లీ తిరగబెడుతుందేమో అని అభిమానులు ఆందోళన చెందుతున్నారు.ఒకవేళ గాయం తీవ్రతరమైనది అయితే కనుక ఫైనల్ మ్యాచ్‌కు అతను దూరం కావాల్సి ఉంటుంది. ఇది ఫైనల్‌కు ముందు భారత జట్టు ఆందోళనలను పెంచుతుంది.అయితే హార్దిక్ గాయంపై బీసీసీఐ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

# 25ఏళ్ల కసి, కోపం, పగతో టీమిండియా - ఫైనల్ రివెంజ్ కోసం వెయిటింగ్!




సరిగ్గా 25 ఏళ్ల క్రితం అంటే 2000వ సంవత్సరం. ఆ రోజు కూడా ఫైనల్ మ్యాచే, ప్రత్యర్థి న్యూజిలాండే. కానీ ఫలితం మాత్రం భారత జట్టుకు వ్యతిరేకం. అయితే ఇప్పుడా ఓటమికి కసి తీర్చుకు నేందుకు సిద్ధమైంది టీమిండియా. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ లో కివీస్ తో తలపడనుంది. మార్చి 9 ఈ తుది పోరు జరగనుంది.అయితే భారత జట్టు, న్యూజిలాండ్ ఐసీసీ ఫైనల్స్‌లో తలపడటం ఇదేం తొలిసారి కాదు. గతంలో రెండు సార్లు ఫైనల్స్‌లో ఢీ కొన్నాయి. మొదటగా 2000 ఐసీసీ నాకౌట్ ట్రోఫీ ఫైనల్. ఈ పోరులో భారత్ పై న్యూజిలాండ్ విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో క్రిస్ కెయిర్న్ష్ అద్భుత సెంచరీతో (113 బంతుల్లో 102) మ్యాచ్ విన్నింగ్ నాక్ ఆడి విజయాన్ని లాగేసుకున్నాడు. అప్పుడు భారత జట్టుకు గంగూలీ సారథిగా వ్యవహరించగా, న్యూజిలాండ్ కు స్టీఫెన్ ఫ్లెమింగ్ సారథిగా వ్యవహరించాడు. మొదట భారత జట్టు 50 ఓవర్లలో 264/6 చేయగా.. అందులో గంగూలీ 117 శతకం బాదాడు. సచిన్ 69 పరుగులు చేశాడు. అయితే మిడిలార్డర్ లో రాహుల్ ద్రావిడ్, వినోద్ కాంబ్లీ, యువరాజ్ సింగ్ విఫలయమ్యారు. అనంతరం భారత జట్టు నిర్దేశించిన లక్ష్యాన్ని కెయిర్న్ష్ సాయంతో న్యూజిలాండ్ ఛేదించింది. అయితే ఈ టోర్నమెంట్ తర్వాత నుంచి ఇప్పటివరకు న్యూజిలాండ్ ఒక్క వైట్-బాల్ ఐసీసీ టైటిల్ కూడా సాధించలేదు. 2015, 2019 ప్రపంచ కప్ ఫైనల్స్ కు చేరుకున్నప్పటికీ పరాజయాన్ని అందుకుంది.2021 ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ లోనూ న్యూజిలాండే విజయం సాధించింది. ఎనిమిది వికెట్ల తేడాతో గెలిచింది. అలా రెండు సార్లు కివీస్ పై ఐసీసీ టోర్నీల్లో మనం ఓడిపోయాం. దీంతో ఈ సారి ఎలాగైనా గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలని భారత జట్టు పట్టుదలతో ఉంది.ఈ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో గ్రూప్ స్టేజ్ ఆఖరి లీగ్ మ్యాచ్ లో కివీస్ - జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్ లో భారతే గెలిచింది. కానీ న్యూజిలాండ్ మాత్రం మనోళ్లపై గట్టిగానే ఒత్తిడిని తీసుకొచ్చింది. కాబట్టి ఈ సారి కూడా ఫైనల్ లో కివీస్ ను తక్కువ అంచనా వేయలేం.

# రాజమౌళి- అమీర్ ఖాన్‌కు సాధ్యం కానిది..!



పురాణేతిహాసం- మహాభారతాన్ని సినిమాగా తీయాలంటే దానికోసం అయ్యే బడ్జెట్లు, కేటాయించాల్సిన సమయం, భారీ సెటప్‌ల గురించి ఫిలింమేకర్స్ చాలా భయపడతారు. భారీతనం నిండిన సెట్లు, కాస్ట్యూమ్స్, విజువల్ గ్రాఫిక్స్, స్టార్ కాస్టింగ్ పారితోషికాలు వగైరా వగైరా చాలా విషయాలు ఝుడిపిస్తాయి. భారతీయ ప్రేక్షకులకు అదృష్టవశాత్తూ బుల్లితెరపై పరిమిత బడ్జెట్ సీరియళ్లతో మహాభారతం కథలను వీక్షించే అవకాశం కలిగింది. మహాభారతం పూర్తి సినిమాని తెరపై చూపించడం సులువు కాదు గనుక, దానిలోని కొన్ని ఎపిసోడ్స్ ని తీసుకుని సినిమాలుగా తీసారు కొందరు.కానీ ఇప్పుడు మహాభారతంపైనే సినిమా తీస్తున్నానని ప్రకటించేశాడు లింగుస్వామి. వరుస పరాజయాలతో అంతగా క్రేజ్ లేని లింగుస్వామి నుంచి ఈ ప్రకటన రావడం ఆశ్చర్యపరిచింది. నిజానికి మహాభారతంపై సినిమాలు తీయాలని దర్శకధీరుడు రాజమౌళి చాలా కాలంగా ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ మహాభారతం సినిమాని అధికారికంగా ప్రకటించాక కూడా ఆపేసాడు. 1000 కోట్ల బడ్జెట్ తో రిలయన్స్ ఎంటర్‌టైన్ మెంట్స్ సమర్పణలో మహాభారతం సిరీస్‌ని అమీర్ భారీగా ప్లాన్ చేయాలనుకున్నాడు.. కానీ ఫెయిలయ్యాడు.బాహుబలి తర్వాత రాజమౌళి మహాభారతం ఆధారంగా సినిమాలు చేస్తారని కథనాలొచ్చాయి. కానీ దిగ్ధర్శకుడికి ఇప్పటివరకూ కుదరలేదు. ఇప్పుడు లింగుస్వామి ఏకంగా ప్రకటించేసాడు. 700 కోట్ల భారీ బడ్జెట్‌తో మహాభారతంపై సినిమాని తెరకెక్కిస్తున్నామని ప్రకటించి అందరి దృష్టిని ఆకర్షించాడు.అయితే అతడు కూడా వెటరన్ డైరెక్టర్స్ తరహాలోనే మహాభారతంలోని ఒక ఘట్టంపై మాత్రమే సినిమాలు తీస్తాడు. అతడి ప్రకారం.... ఈ చిత్రం పౌరాణిక పాత్రలైన అర్జునుడు, అభిమన్యుల చుట్టూ కథాంశం తిరుగుతుంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మహాభారతాన్ని రెండు భాగాలుగా నిర్మించాలని లింగుసామి భావిస్తున్నాడు. అయితే, విస్తృతమైన ప్రీ-ప్రొడక్షన్ పనుల కారణంగా ఈ ప్రాజెక్ట్ ఇప్పుడే ప్రారంభం కాదు. మీడియా వివరాల ప్రకారం.. ప్రతిష్టాత్మక మహాభారతాన్ని ప్రారంభించే ముందు లింగుసామి ఒక తెలుగు సినిమాని కూడా పూర్తి చేస్తాడని తెలిసింది. శతాధిక చిత్రాల కథానాయకుడు రోషన్ తో ఈ సినిమాని తక్కువ సమయంలో పూర్తి చేయనున్నాడని సమాచారం.

# నాని రెండు జడల గెటప్ పై డైరెక్టర్ ఏమంటున్నాడంటే!




నేచురల్ స్టార్ నాని చేస్తున్న సినిమాల్లో ప్రస్తుతం మోస్ట్ అవెయిటెడ్ మూవీ అంటే ది ప్యారడైజ్. రీసెంట్ గా రిలీజైన టీజర్ తో అందరి దృష్టిని ఒక్కసారిగా ఆకర్షించింది ఈ మూవీ. టీజర్ రిలీజవక ముందు నుంచి దాని గురించి ఎంతో మంది చాలా గొప్పగా హైప్ ఇచ్చి చెప్తుంటే ఎందుకింత ఓవర్ హైప్ అనుకున్నారు కానీ టీజర్ వచ్చాక ఇదొక సంచలన టాపిక్ అయిపోయింది.నాని లాంటి ఫ్యామిలీ హీరో సినిమాలో లలిలి కొడుకు అనే పదాన్ని వాడటం గురించి నెట్టింట చాలా పెద్ద డిస్కషన్సే జరుగుతున్నాయి. సినిమా రిలీజయ్యాక ఆ పదం వాడటం తప్పు కానే కాదంటారని ఓ వైపు చిత్ర యూనిట్ చెప్తుంటే, కొంతమంది మాత్రం అలాంటి పదాన్ని సెన్సార్ కూడా లేకుండా ఎలా వాడారని కామెంట్ చేస్తున్నారు.ఇక అది కాకుండా ప్యారడైజ్ టీజర్ లో ఆడియన్స్ ను ఎక్కువ ఎట్రాక్ట్ చేసింది రెండు జడలతో నాని గెటప్. టీజర్ లో నాని ఫేస్ ను రివీల్ చేయకపోయినా వెనుక నుంచి రెండు పొడుగు జడలతో అమ్మాయిలా నానిని చూపించిన విధానం అందరినీ ఆశ్చర్యపరించింది. అసలు నానిని ఆ గెటప్ లో చూపించడానికి కారణమేంటనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.రీసెంట్ గా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల ఓ ఇంటర్వ్యూలో దాని గురించి ఇంట్రెస్టింగ్ విషయాన్ని వెల్లడించాడు. ఈ రెండు జడల గెటప్‌కు, తన బాల్యానికి చిన్న కనెక్షన్ ఉందని, తనకు ఐదేళ్ల వయసు వరకు తన తల్లి తనను అలానే పెంచిందని, దాన్ని మనసులో పెట్టుకునే ఈ సినిమాలో నాని క్యారెక్టర్ ను డిజైన్ చేసినట్టు శ్రీకాంత్ తెలిపాడు.ఇంతకంటే ఆ గెటప్ గురించి ఇప్పుడేం చెప్పలేనని, షూటింగ్ స్టార్ట్ అయ్యాక అవసరాన్ని బట్టి మిగిలిన విషయాలను వెల్లడిస్తామని శ్రీకాంత్ అన్నాడు. అతను చెప్పినదాన్ని బట్టి ఈ రెండు జడల గెటప్ వెనుక మూవీలో ఏదో పెద్ద కథే ఉన్నట్టు అర్థమవుతోంది. ఈ సినిమా కంటెంట్ పై నాని ఎంతో కాన్ఫిడెంట్ గా ఉన్నాడు.గతంలో నాని- శ్రీకాంత్ కలయికలో దసరా సినిమా వచ్చి బ్లాక్ బస్టర్ అయిన విషయం తెలిసిందే. ప్యారడైజ్ మూవీ దసరాను మించి ఉంటుందని, ఈ సినిమాలో మ్యాడ్ మ్యాక్స్ చూస్తారని నాని ఇప్పటికే ప్యారడైజ్ గురించి ఓ రేంజ్ ఎలివేషన్స్ ఇచ్చాడు. ది ప్యారడైజ్ సినిమా తర్వాత శ్రీకాంత్, మెగాస్టార్ చిరంజీవిని డైరెక్ట్ చేయనున్న విషయం తెలిసిందే.

# శ్రుతిహాసన్ జీవితకథ స్ఫూర్తితో సినిమా?



శ్రుతి హాసన్ నటించిన తొలి అంతర్జాతీయ చిత్రం ది ఐ. ఈ చిత్రానికి డాఫ్నే ష్మోన్ దర్శకత్వం వహించారు. ఫింగర్ ప్రింట్ కంటెంట్ నిర్మించింది. ఇటీవల ఫిఫ్త్ వెంచ్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ సినిమాని ప్రదర్శించారు. హర్రర్, సైన్స్ ఫిక్షన్, ఫాంటసీ సినిమాలను నిర్మించడం ఈ బ్యానర్ ప్రత్యేకత.తన ప్రాజెక్ట్ ది ఐ గురించి శ్రుతి హాసన్ మాట్లాడుతూ.. స్క్రిప్ట్ చదివిన క్షణంలోనే ఈ చిత్రం తన కోసమేనని భావించినట్టు తెలిపారు. ప్రేమ, జీవితం, చీకటి .. స్వీయ ఆవిష్కరణ ఇవన్నీ నా సినిమాలో ఉన్నాయి. ఈ కథ నన్ను ఆకర్షించడానికి కారణాలు ఇవే. నా వ్యక్తిగత జీవితంతోను ఇది కనెక్ట్ అయి ఉందని శ్రుతి హాసన్ అన్నారు.ది ఐ తెరనిండుగా భావోద్వేగాలు పలికించేందుకు ఆస్కారం ఉన్న సినిమా. అద్భుతమైన ప్రతిభావంతులైన పూర్తి మహిళా క్రియేటివ్ టీమ్‌తో పనిచేయడం ప్రాజెక్టుకు ప్రత్యేకతను ఆపాదించింది. ఈ అవకాశాన్ని నా దారిలోకి తీసుకురావడానికి విశ్వాన్ని మదించాను.. అని శ్రుతి తెలిపింది. గ్రీస్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కింది.డయానా (హాసన్ పోషించిన) భావోద్వేగ ప్రయాణాన్ని తెరపై అందంగా మలిచారు. తన దివంగత భర్త ఫెలిక్స్ చితాభస్మాన్ని మారుమూల ద్వీపంలో విసిరేసాక.. కథలో ట్విస్టులేమిటన్నది తెరపైనే చూడాలి. ఆ ఘటన తర్వాత ఒక రహస్య ఈవిల్ ఐ కంట్లో డయానా చిక్కుకుంటుంది. దుఃఖం, విధి, అతీంద్రియ శక్తుల ప్రయోగాలతో కలవరపెట్టే కథను తెరపై చూపారు.ఈ చిత్రానికి పలు అవార్డులు అందుకున్న ప్రముఖ రచయిత్రి ఎమిలీ స్క్రిప్ట్ రాశారు. మార్క్ రౌలీ (లాస్ట్ కింగ్‌డమ్, రోగ్ హీరోస్) , బ్రిటిష్ దిగ్గజాలు అన్నా సావ్వా - లిండా మార్లో కూడా కీలక పాత్రలు పోషించారు. యుకె ట్రైల్‌బ్లేజర్ మెలానీ డిక్స్ నిర్మించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM